Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com సంపుటి :2 సంచిక: 75 హైదరాబాద్ పేజీలు: 8 రూ.3/-




### ఓర్వలేక బీఆర్ఎస్ ఇష్టం వచ్చినట్టుగా

## మాట్లాడుతుంది

### రాష్ట్రంలో చాలా అద్భుతంగా

### కాంగ్రెస్ పాలన

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్, డిసెంబర్ 6(తెలంగాణ వీణ):**

డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు కానుంది. బీఆర్ఎస్ నేతల విమర్శలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన చాలా అద్భుతంగా కొనసాగుతోందని.. అది ఓర్వలేక బీఆర్ఎస్ ప్రభుత్వం ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతున్నారని విమర్శించారు.



2లో

● అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ ఏర్పాటు ● పోలీసులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా కాంగ్రెస్ పాలన ● సైబర్ నేరాలను అరికట్టడంలో ప్రభుత్వ సహకారం ● పైరవీలు లేకుండా పోలీస్ శాఖలో బదిలీల, పదోన్నతులు ● ప్రజా పాలన విజయోత్సవాలలో సిఎం రేవంత్ రెడ్డి ● హోం శాఖ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు ● పోలీస్ శాఖపై సీఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు ● రాష్ట్రంలో రాష్ట్ర విపత్తు నిర్వహణ దళం ● 2 వేల మంది సిబ్బందితో ఎన్‌డీఆర్ఎఫ్ ● సిబ్బందికి శిక్షణ ఇప్పించిన ప్రభుత్వం ● ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



### తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో

# పూర్తి స్వేచ్ఛ

ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా తెలంగాణ పోలీసుల ధైర్య సాహసాలు కళ్లకు కట్టినట్లుగా ప్రదర్శించారు. ఇందుకు వేదికగా మారింది హైదరాబాద్ లోని హెచ్ఎండీఏ గ్రౌండ్. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవాలను నిర్వహిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ సందర్భంగా హెచ్ఎండీఏ గ్రౌండ్స్ లో హెూం శాఖ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా పలు స్టాల్స్ లను ఏర్పాటు చేయగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు, అధికారులు వాటిని పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడుతూ.. మహనీయులు అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ ఏర్పడిందని, తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో స్వేచ్చను ఇచ్చిందన్నారు. ఇప్పటికే తాము ఆరు గ్యారెంటీలను ప్రవేశపెట్టామని, అదే రీతిలో ఏడో గ్యారంటీగా స్వేచ్చను అందించమని సీఎం అన్నారు. పోలీసులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా కాంగ్రెస్ పాలన ఏడాది పూర్తి చేసుకుందని తెలిపారు. సైబర్ నేరాలను అరికట్టడంలో ప్రభుత్వం అన్ని విధాలా పోలీసులకు సహకరిస్తుందన్నారు. అలాగే గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వినియోగాన్ని తెలంగాణ పోలీసులు పూర్తి స్థాయిలో అడ్డుకుంటున్నారని, మరింత స్పీడ్ పెంచాల్సిన ఆవశ్యకత పోలీసులపై ఉందన్నారు.

వివరాలు 2లో

### కేసీఆర్, కిషన్ రెడ్డి అపాయింట్ మెంట్ ఇస్తే వెళ్లి

## ఆహ్వానిస్తాం



సచివాలయంలో ఈ నెల 9న విగ్రహావిష్కరణ

తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు విపక్ష నేతలను

ఆహ్వానిస్తాం- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**హైదరాబాద్, డిసెంబర్ 6(తెలంగాణ వీణ):**

తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లను ఆహ్వానిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇందుకోసం వారిని సమయం ఇవ్వాలని కోరినట్లు చెప్పారు. వారు అపాయింట్ మెంట్ ఇస్తే ప్రభుత్వం తరపున ఆహ్వానిస్తామన్నారు. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు విపక్ష నేతలను ఆహ్వానించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కేసీఆర్, కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లను ఆహ్వానిస్తామని సీఎం రేవంత్ రెడ్డి నిన్ననే చెప్పారని గుర్తు చేశారు. వారు ఈ నెల 9న జరగనున్న ఈ కార్యక్రమానికి రావాలని విజ్ఞప్తి చేశారు.

### దళితుల అభివృద్ధికి సైతం ఈ ప్రభుత్వం

## వ్యతిరేకం

విద్యార్థుల్ని మేము ఎవరెస్ట్ ఎక్కిస్తుంటే,

ప్రభుత్వం పాడె ఎక్కిస్తోంది

దళిత బంధు పెంచి ఇస్తామంటూ

హామీ ఇచ్చి మోసం

అసెంబ్లీ సమావేశాలను కనీసం నెల

రోజులపాటు నిర్వహించాలి

భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



2లో

### అన్ని రంగాల్లో కాంగ్రెస్

### మార్క్ పాలన

కేసీఆర్ కుటుంబం పదేళ్ల పాటు

తెలంగాణను దోచుకుంది

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో 50 వేల ఉద్యోగాలే ఇచ్చింది

తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్

**హైదరాబాద్, డిసెంబర్ 6(తెలంగాణ వీణ):**

కేసీఆర్ కుటుంబం పదేళ్ల పాటు తెలంగాణను దోచుకుందని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో 50 వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చిందని విమర్శించారు. కానీ తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 50 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ఇప్పుడు అన్ని రంగాల్లోనూ కాంగ్రెస్ మార్క్ పాలన కనిపిస్తోందన్నారు.ప్రజాపాలన పండుగలో ప్రజలంతా భాగస్వాములు కావాలన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ చేసిన దోపిడీ అంతా ఇంతా కాదన్నారు.

### రేవంత్ రెడ్డి హెూదా, స్థాయిని మరిచి

## మాట్లడుతున్నారు

### చిల్లర మాటలు మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి

### మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం

**హైదరాబాద్, డిసెంబర్ 6(తెలంగాణ వీణ):**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన హెూదాను, స్థాయిని మరిచి చిల్లర మాటలు మాట్లాడుతున్నారని బీజేపీ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కిషన్ రెడ్డికి డీఎన్ఏ పరీక్ష జరగాలంటూ ఆయన చేసిన వ్యాఖ్యలకు శిక్ష తప్పదని హెచ్చరించారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నివాళులర్పించిన ఈటల మాట్లాడుతూ... రాజ్యాంగ స్ఫూర్తిని ప్రధాని మోదీ [illegible] కాపాడుతున్నారన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకున్న ప్రభుత్వాలు ప్రజలకు సేవకులుగా ఉండాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మోసపూరిత హామీలతో ప్రజలను దగా చేస్తోందని విమర్శించారు. ప్రజలకు ఏం మంచి చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం సంబరాలు చేసుకుంటుందో చెప్పాలన్నారు. ప్రజాక్షేత్రంలో తాము ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామన్నారు. రేవంత్ రెడ్డి ఈ ఏడాది కాలంలో ఏం చేశారని అన్ని వర్గాలు ప్రశ్నిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ దుర్మార్గాలను ఖండిస్తూ నిర్వహించబోయే సభకు జేపీ నడ్డా హాజరవుతారని తెలిపారు.

### రాష్ట్రంలో

## నియంతృత్వ పాలన

### ఇన్ని నిర్బంధాలు ఎందుకు?

**హైదరాబాద్,డిసెంబర్ 6 (తెలంగాణ వీణ):**

రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను ఎక్కడికక్కడ అరెస్టులు, నిర్బంధాలు చేయడాన్ని సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించేందుకు వెళ్ళనివ్వకుండా ఈ నిర్బంధాలు ఎందుకని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఇది నీ నిరంకుశ, నియంతృత్వ పాలనకు నిలువుటద్దమని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒకవైపు ప్రజా పాలన విజయోత్సవాలు అని ప్రచారం చేసుకుంటూ, మరోవైపు రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీని ప్రకటించావని ధ్వజమెత్తారు. మీ అప్రజాస్వామిక విధానాలు, రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతున్న వైఖరిని చూసి హైదరాబాద్ నడిగడ్డపై ఉన్న అంబేద్కర్ సైతం నివ్వెరపోతున్నాడని చెప్పారు. అదుపులోకి తీసుకున్న తమ పార్టీ నాయకులు, కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

2లో



### హరీశ్‌రావుతోపాటు

## కవిత నిర్బంధం

**హైదరాబాద్, డిసెంబర్ 6 (తెలంగాణ వీణ):**

ఎమ్మెల్యేలు, నేతల అక్రమల అరెస్టులకు నిరసనగా ట్యాంక్‌బండ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నాకు బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టు చేస్తున్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఎమ్మెల్సీలు కవిత, శంభీపూర్ రాజు, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, పద్మారావు గౌడ్, కేపీ వివేకానంద, డాక్టర్ సంజయ్, బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను హౌస్ అరెస్టు చేశారు. కోకాపేటలోని హరీశ్‌రావు ఇంటి వద్ద పోలీసులు భారీగా మోహరించారు. ఆయన బయటకి వెళ్లనీయకుండా గృహ నిర్బంధం చేశారు. దీంతో పోలీసులతో హరీశ్‌రావు వాగ్వాదానికి దిగారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు నివాళులు అర్పించేందుకు వెళ్లకుండా ఈ నిర్బంధాలు ఎందుకని ప్రశ్నించారు. ఇక శుక్రవారం ఉదయం నుంచే ఎమ్మెల్సీ కవిత ఇంటికి పోలీసులు చేరుకున్నారు.

# వడ్డీ రేట్లు యధాతథం..

### రెపోరేటు 6.50 శాతంగా కొనసాగింపు- వడ్డీ రేట్లను ప్రకటించిన గవర్నర్ శక్తికాంత దాస్

**న్యూఢిల్లీ, డిసెంబర్ 6(తెలంగాణ వీణ):**

దేశ ఆర్థిక వృద్ధి రేటు మందగించిన నేపథ్యంలో ద్రవ్య విధాన కమిటీ సమావేశంలో ఆర్‌బీఐ కీలక నిర్ణయం తీసుకుంది. ఆర్‌బీఐ నగదు నిల్వల నిష్పత్తిని 4.50 శాతం నుంచి 4 శాతానికి తగ్గించింది. ఈ నిర్ణయం బ్యాంకింగ్ వ్యవస్థలో లిక్విడిటీని పెంచడంలో సహాయపడుతుందని, తద్వారా బ్యాంకులు వృద్ధిని వేగవంతం చేయడానికి మరింత ఎక్కువ రుణాలను పంపిణీ చేయగలవని భావిస్తున్నారు.

2లో

Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12280
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# సంపాదకీయం

## నాడు వారు...నేడు వీరు ప్రశ్నిస్తే ఎదురుదాడులు



రాజకీయ పార్టీలు అన్నీ ఒకేలా వ్యవహరిస్తాయి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఓ మాట? అధికారం రాగానే మరో మాట. ఇది వాటి సహజ స్వభావం. పార్లమెంట్ సమావేశాలు అందుకు ఉదాహరణ. పార్లమెంట్ ని స్తంభింపజేయడం ప్రజాస్వామ్య రూపమేనని ఒకప్పుడు వాదించిన బిజెపి నేతలు ఇప్పుడు అదే పని చేస్తున్న ప్రతిపక్షంపై మండిపడుతున్నారు. ప్రతిపక్షాల నిరసన పార్లమెంట్ 'హైజాకింగ్' అట. ఈ మాట స్వయంగా ప్రధాని అన్నారు. అప్పుడు ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిన నిరసన ఇప్పుడు పార్లమెంటును హైజాక్ చేయడం ఎలా అవుతుందో బీజేపీ నేతలే చెప్పాలి. తన సొంత రాజకీయ సందేశాలు ఇవ్వడానికి బిజెపి నాయకులు పార్లమెంటును వేదికగా ఉపయోగించు కుంటున్నారు. బొగ్గు గనుల కేటాయింపు కుంభకోణంపై ప్రతిపక్ష బిజెపి సభ్యులు పార్లమెంట్ సమావేశాలను స్తంభింపజేయడాన్ని 2012 సెప్టెంబరులో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ తప్పుపట్టారు. దీనిపై బిజెపి సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి సుష్మా స్వరాజ్ స్పందిస్తూ పార్లమెంట్ సమావేశాలను సాగనీయకపోవడం కూడా ప్రజాస్వామ్య రూపమేనని బదులిచ్చారు. యుపిఎ-2 ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు వచ్చాయని, అందుకే సభలో ఆందోళన చేస్తున్నా మని ఆమె తెలిపారు. ఇది జరిగి ఓ సంవత్సరం గడిచింది. పార్లమెంటరీ నిబంధనలను ఉల్లంఘిం చారంటూ 20 మంది బిజెపి, తెలుగుదేశం సభ్యులను హౌస్ బులెటిన్‌లో ప్రస్తావించినందుకు బిజెపి ఎగువ సభలో నిరసన తెలిపి, ఆ తర్వాత వాకౌట్ చేసింది. దీనిని సీనియర్ నేత అరుణ్ జైట్లీ సమర్థించుకున్నారు. ఆందోళన చేసిన అధికార పక్ష సభ్యులను వదిలేసి కేవలం ప్రతిపక్ష సభ్యులను మాత్రమే శిక్షించారని ఆయన మండిపడ్డారు. ఘటనలు జరిగి దశాబ్ద కాలం అయింది. ఇప్పుడు పార్లమెంట్ లో స్థానాలు మారాయి. అటు వారు ఇటు, ఇటు వారు అటు అయ్యారు. ప్రధా ని నరేంద్ర మోడీ ఆనాటి పార్టీ నేతల మాటలు మరచిపోయారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం కావడానికి ముందు ఆయన మాట్లాడుతూ పార్లమెంటులో ప్రతిపక్షాల నిరసన 'హైజాకిం గ్'కు ఓ రూపమని వ్యాఖ్యానించారు. 'ప్రజలు తిరస్కరించిన కొందరు వ్యక్తులు తమ రాజకీయ ప్రయోజనాల కోసం విచ్ఛిన్నకర ఎత్తుగడల ద్వారా పార్లమెంటుపై నియంత్రణకు నిరంతరం ప్రయ త్నిస్తున్నారు' అని విమర్శించారు. అప్పటి నుండి ఆయన మద్దతుదారులు, ఇతర బిజెపి నేతలు ఆయన మాటలను తరచూ వల్లె వేస్తూ పార్లమెంట్ కార్యకలాపాలను స్తంభింపజేయ డానికి ఏ రూపంలో ప్రయత్నించినప్పటికీ అది దేశాభివృద్ధిని అడ్డుకోవడానికి జరిపే కుట్రగానే భావించాలంటూ వితండవాదం మొదలు పెట్టారు. ఇక కార్పొరేట్ మీడియా కూడా ప్రధాని వ్యాఖ్యలను వెనకేసుకొచ్చింది. కొన్ని అంశాలపై చర్చ జరగాలన్న ప్రతిపక్ష సభ్యుల డిమాండ్ నుండి ప్రజల దృష్టిని మరలించేందుకు అది ప్రయత్నిస్తోంది కూడా. ప్రస్తుతం ప్రభుత్వ, ప్రతిపక్ష సభ్యుల మధ్య నెలకొన్న వివాదానికి అదానీ కేంద్ర బిందువయ్యారు. ఆయనపై మోసం, ముడుపు ల ఆరోపణలు మోపుతూ న్యూయార్క్ కోర్టులో ఛార్జిషీటు దాఖలైంది. కేంద్ర ప్రభుత్వానికి, అదానీ గ్రూపునకు మధ్య ఉన్న సంబంధాలపై కాంగ్రెస్‌తో పాటు అనేక ఇతర ప్రతిపక్ష పార్టీలు ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ఈ వ్యవహారంపై చట్టసభలో చర్చించాలని ఆ పార్టీలు కోరుతుంటే ప్రభుత్వం ససేమిరా అంటోంది. ఘర్షణలతో అట్టుడికిపోతున్న మణిపూర్‌పై కూడా చర్చించాల్సి ఉన్నదని ప్రతిపక్షాలు అడుగుతుంటే అందుకు కూడా ప్రభుత్వం అంగీకరించడం లేదు. దీంతో సభ నుండి వాకౌట్ చేయడమో లేదా సభను బహిష్కరించడమో తప్ప ప్రతిపక్షాలకు వేరే మార్గం లేకుండా పోతోంది. రూల్ 267 కింద ప్రతిపక్షాలు అసాధారణ రీతిలో నోటీసులు అందించారు. లిస్టింగ్ అయిన సభా కార్యక్రమాలను ఆపేసి, అత్యవసర అంశాలపై చర్చకు పట్టుపట్టడానికి ఈ రూల్‌ను ప్రతిపక్షాలు వాడుకుంటాయి. సభా కార్యకలాపాలు నిలిచిపోవడానికి ప్రతిపక్షాలే బాధ్యత వహించాలని కార్పొరేట్ మీడియా నిందిస్తోంది. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఎలాంటి కార్యకలాపాలు చేపట్టకుండానే ముగిసిపోతాయేమోనని అది ఆందోళన వ్యక్తం చేస్తోంది. రూల్ 267 కింద చర్చకు లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ నిరాకరించారు. మణిపూర్ హింస, వరదల బారినపడి నష్టపోయిన వాయనాడ్‌కు ప్రత్యేక సాయం, బంగ్లాదేశ్‌లో మైనారిటీ హిందువులపై జరుగుతున్న హింసపై కూడా చర్చ జరగాలని ప్రతిపక్షాలు కోరగా ప్రభుత్వం విముఖత చూపుతోంది. 2012లో మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు ప్రతిపక్ష బిజెపి డిమాండ్ మేరకు బొగ్గు గనుల కేటాయింపు కుంభకోణంపై చర్చించేందుకు అంగీకరించారు. నిర్భయ సామూహిక అత్యాచార ఘటనపై కూడా రోజుల తరబడి చర్చ సాగింది. ఈ చర్చల కారణంగానే లైంగిక దాడి విషయంలో కొత్త చట్టం వచ్చింది. అయితే ఇప్పుడు కాషాయ పార్టీ మాత్రం పార్లమెంటును తన రాజకీయ సందేశాల కోసం వాడుకుంటోంది. సభలో చర్చల సమయంలో హిందీని ప్రధాన భాషగా రుద్దేందుకు ఆ పార్టీ ప్రయత్నించింది. ఇరువురు సభాపతులు తటస్థ పరిశీలకుల మాదిరిగా కాకుండా బిజెపి ప్రతినిధులుగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వంపై విమర్శలు చేసే ప్రతిపక్ష నేతల మైక్రోఫోన్లను కట్ చేస్తున్నారు. గత దశాబ్ద కాలంగా సభా కార్యకలాపాలు ఏకపక్షంగానే సాగుతున్నాయి. ప్రతిపక్ష ఎంపీలు ప్రభుత్వంపై విమర్శలు చేస్తుంటే వారిని సభ నుండి బహిష్కరిస్తున్న ఉదంతాలు ఎక్కువగా చోటుచేసుకుంటున్నాయి. హిందూత్వ ప్రచార చిత్రం 'ది సబర్మతి రిపోర్ట్'ను వీక్షించేందుకు మోడీ, ఆయన క్యాబినెట్ సహచరులు ఇటీవల పార్లమెంట్ గ్రంథాలయాన్ని వేదికగా మార్చేశారు. గడచిన రెండు ప్రభుత్వాల పాలనలోనూ ప్రధాని మోడీ పార్లమెంటుకు వచ్చిన సందర్భాలు చాలా అరుదు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సభలో జరిగిన చర్చకు ఇచ్చిన సమాధానాన్ని కూడా ఆయన ఎన్నికల ప్రచారంగా మార్చేశారు. పార్లమెంటులో ప్రతిపక్షం లేవనెత్తిన ప్రశ్నలపై ప్రభుత్వ వైఖరిని ఆయన స్పష్టం చేయలేదు. ఒకవేళ ప్రభుత్వం వైపు నుండి సమాధానాలు వచ్చినా అవి సాదాసీదాగా, దాటవేసే రీతిలో ఉంటున్నాయి. సభలో చర్చ జరపకుండానే అనేక బిల్లులను ప్రభుత్వం ఆమోదింపజేసుకుంది. బిల్లుల ప్రతులు తమకు అందలేదని, ముసాయిదాల అధ్యయనానికి తమకు తగిన సమయం ఇవ్వలేదని ప్రతిపక్షం తరచూ ఫిర్యాదు చేసింది. ప్రతిపక్ష ఎంపీలను ప్రజలు తిరస్కరించారంటూ మోడీ చేసిన ప్రకటన వారి పాత్రను తక్కువ చేసి చూపడమే అవుతుంది. వాస్తవానికి ఇటీవలి సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించింది ప్రతిపక్షాలను కాదు? బిజెపినే.

# తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో పూర్తి స్వేచ్ఛ

మొదటి పేజీ తరువాయి

**తెలంగాణ వీణ ప్రతినిధి**

ఎలాంటి పైరవీలు లేకుండా పోలీస్ శాఖలో బదిలీల, పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేసినట్లు సీఎం పునరుద్ఘాటించారు. హైదరాబాద్ అంటేనే డ్రగ్స్ విక్రయాలు నిర్వహించేందుకు భయపడే రీతిలో పోలీసులు విధులు నిర్వర్తించాలని సీఎం సూచించారు. అలాగే విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా కూడా పోలీస్ శాఖ కూడా తన వంతు భాద్యత వహించాలని సీఎం సూచించారు. ట్రాఫిక్ విధుల్లోకి ట్రాన్స్ జెండర్స్ ను తీసుకొని ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందని, సమాజ నిర్లక్ష్యానికి గురైన వారి విధులను పోలీస్ శాఖ సద్వినియోగం చేసుకుంటుందని తెలిపారు. ఉగ్రవాదుల ముప్పు సమయంలో గ్రేహౌండ్స్ బలగాలు ప్రాణాలు అర్పిస్తే వారి కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక సహకారం అందిస్తూ తోడ్పడుతుందన్నారు. తెలంగాణ హోం గార్డ్స్ కి జీతాలు పెంచినట్లు సీఎం శుభవార్త చెప్పారు. ఎవరైనా హోం గార్డ్స్ విధుల్లో ప్రాణాలు అర్పిస్తే, వారి కుటుంబాలకు రూ. 5 లక్షలు అందిస్తామన్నారు. అంతేకాకుండా వారికి హెల్త్ కార్డ్ లు కూడా అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, కొత్త సంవత్సరంలో నూతన ఆదేశాలు అమలవుతాయని సీఎం అన్నారు. పోలీస్ కుటుంబాల పిల్లల చదువుల కోసం యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ కూడా ఏర్పాటు చేస్తున్నామని, అందుకు 50 ఎకరాలలో స్కూల్ నిర్మించడం జరుగుతుందని, హోం గార్డ్ నుండి డీజీపీ స్థాయి అధికారి పిల్లలకు ఉచిత విద్యను కార్పొరేట్ స్థాయిలో అందిస్తామని సీఎం వరాల జల్లు కురిపించారు. రాష్ట్రంలో సుమారు 94 వేల మంది పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్నారని, వారి కృషి ఉత్తమ విధులతోనే రాష్ట్రం శాంతిభద్రతల పరిరక్షణలో ఎప్పుడూ ముందంజలో ఉందని సీఎం అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు రాష్ట్ర విపత్తు నిర్వహణ దళంను (ఎస్‌డీఆర్ఎఫ్) ప్రారంభించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా హోంశాఖ వేడుకలను నిర్వహించింది. ఈ క్రమంలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో దాదాపు రెండు వేల మంది సిబ్బందితో ఎస్‌డీఆర్ఎఫ్‌ను ఏర్పాటు చేశారు. రాష్ట్ర విపత్తు దళానికి చెందిన బోట్స్‌ను కూడా సీఎం ప్రారంభించారు. భారీ అగ్నిప్రమాదాలు, భూకంపం, వరదలు వంటి విపత్తులు సంభవించినప్పుడు ఈ దళం అత్యవసర సహాయక చర్యలు చేపట్టనుంది. అగ్నిమాపక కేంద్రాలు ఇక నుంచి ఎస్‌డీఆర్ఎఫ్ స్టేషన్లుగా రూపాంతరం చెందనున్నాయి. జులై, ఆగస్ట్ నెలల్లో భారీ వర్షాలు కురవడంతో హైదరాబాద్, ఖమ్మం సహా పలు ప్రాంతాలు నీట మునిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... ఎన్‌డీఆర్ఎఫ్ తరహాలో సుశిక్షితులైన దళం అవసరమని భావించి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో ఎస్‌డీఆర్ఎఫ్ ను ఏర్పాటు చేయడంతో పాటు దీనిని ఆధునికీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.35.03 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో ఆధునాతన పరికరాలు, కొత్త అగ్నిమాపక వాహనాలను కొనుగోలు చేసి సిబ్బందికి ఎస్‌డీఆర్ఎఫ్ ప్రాథమిక కోర్సులో శిక్షణ ఇప్పించారు.

# దళితుల అభివృద్ధికి సైతం ఈ ప్రభుత్వం వ్యతిరేకం

మొదటి పేజీ తరువాయి

**హైదరాబాద్, డిసెంబర్ 6(తెలంగాణ వీణ):**

అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా భారత రాష్ట్ర సమితి ) వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. "అంబేద్కర్ వారసత్వం, లెగసీ సమాజానికి తెలియకూడదనే దురుద్దేశంతో, అంబేద్కర్ వ్యతిరేక ఆలోచనా విధానంతో ఆయన వర్ధంతిని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించడం లేదు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా అతిపెద్ద అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర ప్రభుత్వం కనీసం పూలమాల కూడా వెయ్యట్లేదు. దళితులందరికీ సమాజంలోని ప్రజలందరికీ స్ఫూర్తినిచ్చే అంబేద్కర్ భారీ విగ్రహాన్ని ఎందుకు నిర్లక్ష్యం చేస్తుందో రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పాలి. దీని వెనుక ఉన్న లక్ష్యాలను రాష్ట్ర ప్రభుత్వం తెలియజేయాలి. కేవలం కాంగ్రెస్ హై కమాండ్ ఉద్దేశాలతోనే అంబేద్కర్ విగ్రహానికి అవమానం చేస్తున్నారా?" అని కేటీఆర్ ప్రశ్నించారు. "ప్రకాష్ అంబేద్కర్ చేత ప్రారంభించిన మహా విగ్రహానికి ఎందుకు అవమానం చేస్తుంది? తాళాలు వేసి బంధించి కనీసం శుభ్రపరచకుండా ఎందుకు పెట్టింది. బీఆర్ఎస్ పైన అక్కసు ఉంటే దానిని అంబేద్కర్ విగ్రహం పైన ఎందుకు చూపిస్తున్నారు. అంబేద్కర్‌కు నివాళులు అర్పించకుండా అడ్డుకుంటుంది మమ్మల్ని కాదు అంబేద్కర్ వారసులను అంబేద్కర్ ఆలోచన విధానాన్ని. అంబేద్కర్‌కి నివాళులు అర్పించాలనే ఇంగిత సంస్కారం లేని కుసంస్కారి రేవంత్ రెడ్డి. ప్రపంచం అబ్బురపడిన మహా మేధావి అంబేద్కర్ గారిని స్మరించుకునేందుకు ప్రపంచవ్యాప్తంగా ఎక్కడికక్కడో విగ్రహాలు ఏర్పాటు చేసుకున్నారు. అదే స్ఫూర్తితో దేశానికి ఒక గొప్ప సందేశం ఇచ్చేలా ఏర్పాటు చేసుకున్న 125 ఫీట్ల అంబేద్కర్ విగ్రహం పైన ప్రభుత్వం కావాలని నిర్లక్ష్యం వహిస్తున్నది" అని కేటీఆర్ అన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానానికి అంబేద్కర్ విగ్రహానికే కాదు దళితుల అభివృద్ధికి సైతం ఈ ప్రభుత్వం వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నది. దళిత బంధు పెంచి ఇస్తామంటూ ఎన్నికల్లో హామీ ఇచ్చి మోసం చేసింది. దళిత బంధు చెక్కులను రద్దుచేసి వారి జీవితాలను మారకుండా చేస్తున్నది. పేద దళిత గిరిజన బహుజన బిడ్డలను ఉన్నత చదువుల కోసం గత ప్రభుత్వం విదేశాలకు పంపిస్తే%ఔ% ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఓర్వలేక వారి ఓవర్సీస్ స్కాలర్షిప్పులను నిలిపివేశారు. తెలంగాణ బిడ్డలు విదేశాల్లో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. గురుకుల విద్యార్థులను మేము ఎవరెస్ట్ ఎక్కిస్తే, ఈ ప్రభుత్వం వారిని పాడె ఎక్కిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని వివక్షను చేతగానితనాన్ని దాచిపెట్టడం కోసమే భారత రాష్ట్ర సమితి చేపట్టిన గురుకుల బాటను అడ్డుకుంది" అని కేటీఆర్ తెలిపారు. "ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వంటి నాయకుల పైనా కేసులు పెట్టింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ రాజ్యాంగ పరిరక్షకుని మాదిరిగా పోజులు కొడుతూ దేశంలో తిరుగుతున్నారు. ఉత్తరప్రదేశ్‌లో తమను అడ్డుకున్న పోలీసుల పైన ఉక్రోషం వ్యక్తం చేసిన రాహుల్ గాంధీ, అదే హోదాలో ఉన్న ఎమ్మెల్యేలను శాసనసభ పక్ష నేతలను తెలంగాణ పోలీసులు అడ్డుకున్న విషయాన్ని గుర్తించాలి. తమ సొంత కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేకంగా నియంతృత్వంగా వ్యవహరిస్తున్న తీరుని గుర్తించాలి. నిజంగానే రాహుల్ గాంధీకి రాజ్యాంగం పైన ప్రేమ ఉంటే తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్న తీరు పైన సద్బుద్ధి ప్రసాదించాలని సూచించాలి" అని కేటీఆర్ అన్నారు. "రానున్న అసెంబ్లీ సమావేశాలను కనీసం నెల రోజులపాటు నిర్వహించాలి. 11 నెలల కాలంలో ఈ రాష్ట్రం సబ్బండ వర్గాలకు చేసిన అన్యాయాలను ప్రశ్నిస్తాము. లగచర్ల అంశం నుంచి మొదలుకొని రాష్ట్రంలో కొనసాగుతున్న ఆత్మహత్యలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీల అమలులో వైఫల్యం, వ్యవసాయ రంగ సంక్షేమం, ప్రతి అంశం పైనా, ప్రజా సమస్యల పైన రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాము. మా పార్టీ అధ్యక్షులు తెలంగాణ ప్రధాత కేసీఆర్ గారి పైన కాకికూతలు కారుకూతలు మానకుంటే ముఖ్యమంత్రి కి ముఖ్యమంత్రి పదవికి కూడా గౌరవం ఇవ్వాల్సిన అవసరం లేదు. ఇదే ముఖ్యమంత్రి సోనియాగాంధీని అడ్డగోలుగా దూషించిన విషయాన్ని ప్రజలు ఎప్పటికీ మర్చిపోరు. రేవంత్ రెడ్డి నోటి తీరు మార్చుకుంటేనే ఆయన పదవికి గౌరవం దక్కుతుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. తమ ప్రవర్తనతో పదవులకు వ్యక్తులకు గౌరవం వస్తుంది. కానీ అడుక్కుంటే కాదని రేవంత్ రెడ్డి తెలుసుకోవాలి. రేవంత్ రెడ్డి ఏర్పాటు చేస్తున్నది తెలంగాణ తల్లి విగ్రహమా%ఔ% కాంగ్రెస్ తల్లి విగ్రహమా%ఔ% చెప్పాలి" అని కేటీఆర్ ప్రశ్నించారు. ప్రభుత్వాలు మారినప్పుడు విగ్రహాల రూపులు చరిత్రను మారుస్తామంటే ఎవరూ ఒప్పుకోరు. ఉద్యమకాలంలో సబ్బండ వర్గాలు, కవులు, కళాకారులు, మేధావులు అంతా కలిసి తెలంగాణ పరిస్థితిలకు అనుగుణంగా సంస్కృతికి అనుగుణంగా రూపం ఇచ్చిన తల్లి విగ్రహమే తెలంగాణ తల్లి. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధాలను దాటుకొని ఒక దేవతను ఊరేగించిన మాదిరి తెలంగాణ తల్లి విగ్రహ స్థాపన చేశాం. రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి రూపు మారుస్తానని తెలంగాణ చరిత్రను మారుస్తానని నీచమైన మనస్తత్వంతో ఈ కుటిల ప్రయత్నం చేస్తున్నారు. గతంలో ఇందిరాగాంధీ భరతమాత విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే తర్వాతి ప్రభుత్వాలు మార్చాయా? తెలుగు తల్లిని, కన్నడ తల్లిని మార్చనప్పుడు తెలంగాణ తల్లిని మార్చే కుసంస్కారం భావదారిద్ర్యం రేవంత్ రెడ్డికి ఎందుకు? కచ్చితంగా మేము ప్రభుత్వంలోకి రాగానే రాహుల్ గాంధీ తండ్రి విగ్రహం ఏర్పాటు చేసిన చోట తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఘనంగా ఏర్పాటు చేస్తాం. అమరవీరుల స్తూపానికి అంబేద్కర్ సచివాలయానికి మధ్యన ఉండాల్సింది కచ్చితంగా తెలంగాణ తల్లి విగ్రహం. అందుకే రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ తండ్రి విగ్రహం పంపాల్సిన చోటికి పంపిస్తాం. తెలంగాణ చరిత్రను మారుస్తామంటే ఊరుకునేది లేదని కేటీఆర్ మండిపడ్డారు.

మొదటి పేజీ తరువాయి

# వడ్డీ రేట్లు యధాతథం..

ఆర్‌బీఐ తీసుకున్న ఈ నిర్ణయం రూ.1.16 లక్షల కోట్ల నగదును పెంచడంలో దోహదపడుతుంది. సెంట్రల్ బ్యాంక్ తన పాలసీ రేటులో అంటే రెపో రేటులో ఎలాంటి మార్పు చేయలేదు. రెపో రేటు 6.50 శాతం వద్ద కొనసాగుతోందని, ఫిబ్రవరి 2023 నుండి రెపో రేటులో ఎటువంటి మార్పు లేదని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ప్రకటించారు. వడ్డీ రేట్లలో ఎలాంటి మార్పు చేయకపోవడం వరుసగా ఇది 11వసారి. 2023 ఫిబ్రవరి నుంచి కేంద్ర బ్యాంకు ఈ రేటును ఇలాగే కొనసాగిస్తూ వస్తోంది. క్యాష్ రిజర్వ్ రేషియోలో 50 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్లు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ప్రకటించారు. %జ== - % 4.50 శాతం నుండి 4 శాతానికి తగ్గించారు. నగదు నిల్వల నిష్పత్తి తగ్గింపును రెండు దశల్లో అమలు చేయనున్నారు. దీంతో బ్యాంకింగ్ వ్యవస్థలోకి రూ.1.16 లక్షల కోట్ల అదనపు నగదు అందుబాటులోకి వస్తుంది. ఆర్‌బీఐ మానిటరీ పాలసీ కమిటీ మూడు రోజుల సమావేశం డిసెంబర్ 4న ప్రారంభం కాగా, ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను శుక్రవారం(డిసెంబర్ 6) ప్రకటించారు. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం, వృద్ధిని కొనసాగించడంతోపాటు ధరలను స్థిరంగా ఉంచడమే మా లక్ష్యం అని ఆర్‌బిఐ గవర్నర్ అన్నారు. అదే సమయంలో వృద్ధిని కొనసాగించడం ముఖ్యమని, ఇది ఆర్‌బిఐ చట్టంలో కూడా ఉందన్నారు. జిడిపి వృద్ధి రేటు క్షీణతపై ఆర్‌బిఐ గవర్నర్ మాట్లాడుతూ, ఆర్థిక వృద్ధి రేటు క్షీణతకు కారణం పారిశ్రామిక ఉత్పత్తి క్షీణత. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో పారిశ్రామిక వృద్ధిరేటు 7.2 శాతం కాగా, రెండో త్రైమాసికంలో 2.1 శాతానికి తగ్గింది. తయారీ రంగం వృద్ధి రేటు తగ్గిందని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో డిమాండ్ పెరిగిందని, అయితే పట్టణ ప్రాంతాల్లో డిమాండ్ తగ్గుతోందని ఆర్‌బీఐ గవర్నర్ తెలిపారు. ఆర్‌బీఐ వృద్ధి రేటు అంచనాను తగ్గించింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో, ఆర్‌బిఐ జిడిపి వృద్ధి రేటు 6.6 శాతంగా అంచనా వేసింది. ఇది అంతకుముందు 7.2 శాతం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో జీపీపీ వృద్ధి రేటు 6.6 శాతంగా, నాల్గవ త్రైమాసికంలో 6.8 శాతంగా ఆర్‌బీఐ అంచనా వేసింది.

# ఓర్వలేక బీఆర్ఎస్ ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతుంది

మొదటి పేజీ తరువాయి

ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేకుండా గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిన్నా భిన్నం చేసిందని మండి పడ్డారు. ప్రజలపై భారం వేయకుండా ఆర్థిక శాఖను ముందుకు కొనసాగిస్తున్నాం అన్నారు. ప్రపంచ వాతావరణం వల్ల గ్రీన్ ఎనర్జీ పై తెలంగాణ ప్రభుత్వం దృష్టి పెట్టిందని.. త్వరలోనే కొత్త విద్యుత్ పాలసీ తీసుకురాబోతునాం అని భట్టి విక్రమార్క అన్నారు.గత ప్రభుత్వం విద్యుత్ శాఖలో తీసుకున్న నిర్ణయాల వల్ల ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాం అని తీవ్రంగా మండిపడ్డారు. ఒక్క యాద్రాద్రి భద్రాద్రి పవర్ ప్లాంట్ల వద్ద గత ప్రభుత్వం నిర్ణయాల వల్ల ప్రతి ఏటా 170 కోట్లకు పైగా భారం పడిందన్నారు. కొంతమంది స్వార్థం వల్ల విద్యుత్ రంగంలో ఆర్థిక భారం పడుతుందని భట్టి అన్నారు. ఛత్తీస్ ఘడ్ ఒప్పందాల వల్ల 630 ఆర్థిక భారం ప్రభుత్వం పై పడుతుందన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిచేసి యాదద్రిలో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అనుసంధానం చేయబోతున్నాం అని అన్నారు. గత ప్రభుత్వం తప్పుడు నిర్ణయాల వల్ల విద్యుత్ డిస్కంల పై దాదాపుగా 10వేల కోట్ల భారం పడుతుందని విమర్శలు గుప్పించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా 24 గంటల కరెంటు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. 50లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. భవిష్యత్తులో అన్ని రకాల విద్యుత్ ఉత్పత్తి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో కరెంట్ కోతలు లేకుండా చర్యలు తీసుకున్నామని. అన్ని రంగాలతో కూడిన విజన్ డాక్యుమెంట్ ప్లానింగ్ డిపార్ట్మెంట్ తయారు చేస్తోందన్నారు. ఈ సందర్భంగా 1.28 కోట్ల దరఖాస్తులు ప్రజా పాలనలో వచ్చాయని ఆనందం వ్యక్తం చేశారు.

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# భారత రత్న బాబాసాహెబ్ అంబేద్కర్ 68 వ వర్ధంతి..

### ఘనంగా నివాళులు అర్పిచిన జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్..

**తెలంగాణ వీణ/నాచారం:**

నాచారం డివిజన్ బీజేపీ ఆధ్వర్యంలో భారత రత్న బాబాసాహెబ్ అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా వారికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది, ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షుడు మల్క ప్రకాష్,రాష్ట్ర బీజేపీ గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి రవి నాయక్, మేడ్చల్ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల నర్సింగ్ రావు, జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, జిల్లాబీజేపీ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు రాగిరి మోహన్ రెడ్డి, ఉప్పల్ మహిళ కన్వినర్ అనిత పద్మ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు రవికాంత్ ,డివిజన్ ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్, అంజి, గోపి, క్రాంతి కుమార్,యోగేశ్వర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, నవీన్ గౌడ్, దయ గౌడ్,కి రాజిరెడ్డి, శ్రీనివాస్ యాదవ్,ఉదయ్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి, శ్రీమూర్తి నాగరాజు,మహిళ మోర్చా అధ్యక్షురాలు మంజులవాణి, వరలక్ష్మి, కృష్ణ, శేఖర్ బాబు, వెంకటేష్ మొదలగు వారు పాల్గొన్నారు.





# భారత రత్న బాబాసాహెబ్ అంబేద్కర్ 68 వ వర్ధంతి..

### ఘనంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ సికింద్రబాద్ ఇంచార్జి ఆదం సంతోష్ కుమార్..

**తెలంగాణ వీణ/తార్నాక:**

సీతాఫల్ మండి డివిజన్ కాంగ్రెస్ పార్టీ సికింద్రబాద్ ఇంచార్జి ఆదం సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో భారత రత్న బాబాసాహెబ్ అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా వారికి ఘనంగా నివాళులు అర్పించారు, ఈ కార్యక్రమంలో తార్నాక డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ వేముల శ్రీనివాస్,కే నరసింహ, ఇ నరసింహ,జి.వెంకటేష్,బి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.








# రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం అందరం ఐక్యం కావడంమే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి మనం ఇచ్చే ఘనమైన నివాళి

## వలిగొండ నరసింహ ఓయూ విద్యార్థి నాయకులు

**తెలంగాణ వీణ/ఓయూ**

ఓయూలో ఆర్ట్స్ కాలేజ్ ముందు డా. బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు వలిగొండ నరసింహ మాట్లాడుతూ. దేశంలో మరెన్నడు లేని విధంగా కుల,మతం ప్రాంతం, సంస్కృత సంప్రదాయాలు రాష్ట్రాల మధ్య విభజనలు సృష్టిస్తూ, ప్రజల సంక్షేమం ,దేశ భద్రత కోసం కాకుండా , కొద్దిమంది కార్పొరేట్ వ్యాపారుల కోసం, రాజకీయ లబ్ధి కోసం ,పనిచేస్తున్న ఆర్ఎస్ఎస్ మరియు బిజెపి అనుబంధం సంస్థలపై అందర ఐక్యమై పోరాటం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. నిజమైన జాతీయవాదం అంటే ఈ దేశంలో విభిన్న సంస్కృతులు ఆచారాలు, సంప్రదాయాలను గౌరవిస్తూ, మహిళలకు సమాజంలో రాజకీయాల్లో సమాన అవకాశాలు కోసం ,సమాఖ్య స్ఫూర్తితో, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షణ ,సామాజిక న్యాయం కోసం పరితపించే వాళ్లే నిజమైన జాతీయవాదులు, అని ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన సర్వస్వం కోల్పోయి రచించిన భారత రాజ్యాంగాన్ని ఈరోజు కేంద్రంలోని బిజెపి మోడీ షా ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుంది. దేశ ప్రజలందరినీ కన్నబిడ్డల్లా కాపాడుకున్న భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం, విభిన్న వాదాలు, వేదికలు, పార్టీలలో ఉన్నప్పటికీ అందరం ఐక్యం కావాలని కోరడం జరిగింది, రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం పోరాటాలకు విద్యార్థి యువత సిద్ధంగా ఉండాలని కోరడం జరిగింది. డిబిసిఎ స్టేట్ కోఆర్డినేటర్ జంగిలి దర్శన్, ఇప్లు



స్టూడెంట్ యూనియన్ ప్రెసిడెంట్ వికాస్ , ఎస్ఎస్ఎఫ్ స్టేట్ ప్రెసిడెంట్ వేదాంత్ మౌర్య , విద్యార్థుల రాజకీయ పార్టీ కల్వకుర్తి కంటెస్టెడ్ ఎమ్మెల్యే వినయ్ విప్లవ్, ఆదివాసి విద్యార్థి నాయకుడు అన్సార్ దొర, కాందాన్ మీడియా సతీష్ విద్యార్థి నాయకులు కూరపాటి ఆంజనేయులు అశోక్ తదితరులు పాల్గొన్నారు

# ఏబీవీపీ ఉస్మానియా యూనివర్సిటీ నూతన కమిటీ నియామకం అధ్యక్షులుగా దృహన్ , కార్యదర్శిగా శివశంకర్

**తెలంగాణ వీణ/ఓయూ:**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఉస్మానియా యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ 6 సామాజిక సమరసత దినోత్సవం (అంబేద్కర్ వర్ధంతి) పురస్కరించుకొని ఈరోజు ఆర్ట్స్ కళాశాల రూమ్ నెంబర్ 57 లో సెమినార్ నిర్వహించి ఏబీవీపీ ఉస్మానియా యూనివర్సిటీ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీకి ముఖ్య అతిథులుగా తెలంగాణ ప్రాంత సంఘటన మంత్రి తోట లవన్ కుమార్, గ్రేటర్ హైదరాబాద్ మహానగర ప్రొఫెసర్ ప్రముఖ రామకృష్ణ హాజరై, అంబేద్కర్,ఈ దేశానికి చేసిన సేవలను కొనియాడారు అదేవిధంగా యువత అంతా ఆయన్ని ఆదర్శంగా తీసుకొని దేశ భవిష్యత్తు కోసం ఆలోచించాలని మాట్లాడారు, ఏబీవీపీ గత 75 సంవత్సరాలుగా విద్యార్థి లోకానికి చేసిన సేవలను దేశ అభ్యున్నతి గురించి ఆలోచించిన విధానాన్ని విద్యార్థులకు తెలియజేశారు ఉస్మానియా యూనివర్సిటీ ఏబీవీపీ చేసిన పోరాటాలను తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించి స్వరాష్ట్ర సాధనలో ముందుండి కొట్లాడిందని కొనియాడారు, తెలంగాణ వచ్చి దశాబ్ద కాలమైన తెలంగాణలో గత ప్రభుత్వం మరియు ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల గురించి విశ్వవిద్యాలయాల గురించి ఆలోచించకపోవడం బాధాకరమని యూనివర్సిటీ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి లోకం అందరు కూడా ఏకతాటిగా ఉండి కొట్లాడాలని తెలియజేశారు. ఏబీవీపీ ఉస్మానియా యూనివర్సిటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్షులుగా దృహన్( ఎం ఏ ఫిలాసఫీ ) మరియు కార్యదర్శిగా శివశంకర్ (ఎంఎస్సీ జియో ఫిజిక్స్) నీ ఎన్నుకోవడం జరిగింది నూతన కార్యవర్గాన్ని ప్రకటించడం జరిగింది నూతన కార్యవర్గానికి వారు శుభాకాంక్షలు



తెలియజేశారు ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మహా నగర సంఘటన మంత్రి రాజశేఖర్ జి ,జాతీయ కార్యవర్గ సభ్యులు జీవన్ విద్యానగర్ విభాగ్ కన్వీనర్ మరియు స్టేట్ జాయింట్ సెక్రెటరీ పృథ్వితేజ, జాతీయ మీడియా ట్రోలి మెంబర్ శ్రీహరి, స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్స్ కమల్ సురేష్, సుమన్ శంకర్ అలివేలి రాజు, విద్యానగర్ జిల్లా కన్వీనర్ హరిప్రసాద్ షోద్ కన్వీనర్ శ్రీధర్ యూనివర్సిటీ విద్యార్థి నాయకులు కోటి, మహేందర్, మల్లేష్, శ్రీనివాస్, నరేష్ నిరూపాక్షి, కృష్ణవేణి, విదిత, మరియు యూనివర్సిటీ విద్యార్థి నులు పాల్గొన్నారు.

## గాంధీభవన్ మరియు ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల కేంద్రంగా ముఖ్యమంత్రివర్యులు అనుమల రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేసిన జూనియర్ లెక్చరర్స్ సెలెక్టెడ్ అభ్యర్థులు

**తెలంగాణ వీణ/ఓయూ:**

వివిధ యూనివర్సిటీల నుండి జిల్లాల నుండి టి ఎస్ పి ఎస్ సి ద్వారా సెలెక్ట్ అయిన 1392 జూనియర్ లెక్చరర్స్ అభ్యర్థులు గాంధీభవన్ కు %డ% ఉస్మానియా యూనివర్సిటీకి తరలివచ్చి కృతజ్ఞత భావంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పాలభిషేకం చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో 8 సంవత్సరాల తర్వాత వచ్చిన నోటిఫికేషన్ రెండు సంవత్సరాల క్రితం భర్తీకి నోచుకోని జూనియర్ లెక్చరర్ పోస్టులకు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో అతి త్వరగా రిజల్ట్స్ ఇవ్వడం గర్వకారణమని అభ్యర్థులు అన్నారు అదేవిధంగా ఈ విజయోత్సవాలలోని భాగంగానే రాష్ట్ర మొత్తం నిరుద్యోగలకు పెద్ద పండగ వాతావరణం లాగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్నది అందులో భాగంగా 1392 మంది జూనియర్ లెక్చరర్స్ గా సెలెక్ట్ అయిన మాకు కూడా నియమక పత్రాలు ఇస్తే ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంలో ముందు ఉంటామని పేర్కొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే నిరుపేద విద్యార్థులకు ఎంసెట్,నీట్ తదితర ఉన్నత ప్రవేశ పరీక్షల లొ ప్రతిభ ఘన పరిచేలా కృషి చేస్తామని, ప్రభుత్వ విద్యారంగ ప్రక్షాళన లక్ష్యానికి మద్దతు గా ఉంటూ రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వం లో రాష్ట్ర అభివృద్ధి, విద్యార్థుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని అన్నారు..






# అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన శేరి సతీష్ రెడ్డి

**తెలంగాణ వీణ – కూకట్ పల్లి...**

రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి శేరి సతీష్ రెడ్డి నివాళులు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా. శేరి సతీష్ రెడ్డి ఆఫీస్ లో బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ, రాజ్యాంగం రచించిన దేవుడు ,సమ సమాజ స్థాపన స్ఫూర్తిదాత అంబేద్కర్ కి ఘన నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సంజీవరావు, మేకల మైకల్, రఘునందన్ బాబు, బాబురావు, గిరి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



# దుబ్బాక యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా దాసరి ప్రఫూల్.

**తెలంగాణ వీణ,చేగుంట,డిసెంబర్ 6**

వడియారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దాసరి ప్రతిభ ప్రభాకర్ కుమారుడైన దాసరి ప్రఫుల్ దుబ్బాక యూత్ ఉపాధ్యక్షుడు ఎన్నికైనాడు ఎన్నికైనందున అందరూ అభినందనలు తెలిపారు.వడియారం నుండి చేగుంట గాంధీ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేగుంట చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్,స్టాలిన్ నర్సింలు,సంద్రు శ్రీకాంత్,పులి రమేష్, కమలాకర్,అనిల్,దేవరాజ్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వడియారం అంబేద్కర్ యూత్ యువకులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది





# డి.బి.ఎస్.ఏ ఆధ్వర్యంలో ఓయూలో ఘనంగా డా.బాబాసాహెబ్ అంబెడ్కర్ 68 వ వర్ధంతి వేడుకలు.

## డా.బాబాసాహెబ్ అంబెడ్కర్ ఆశయాలను కొనసాగించడమే డా.అంబెడ్కర్ కి మనం ఇచ్చే నిజమైన నివాళి..డి.బి.ఎస్.ఏ విద్యార్థి సంఘం

**తెలంగాణ వీణ/ఓయూ:**

ప్రపంచ మేధావి,నవ భారత నిర్మాత, భారత దేశ రూపు రేఖలను మార్చిన ఘనుడు,సబ్బండా వర్గాల ఆశా జ్యోతి, మానవ హక్కుల ప్రదాత, డా.బాబాసాహెబ్ అంబెడ్కర్ గారీ 68 వ వర్ధంతి సందర్బంగా ఈ రోజు ఉస్మానియ యూనివర్సిటీలో డి.బి.ఎస్.ఏ ఆధ్వర్యంలో డి.బి.ఎస్.ఏ స్టేట్ కో ఆర్డినేటర్ జంగిలి దర్శన్ అధ్యక్షతన,వివిధ విద్యార్థి సంఘాల సమక్షంలో డా.బాబాసాహెబ్ అంబెడ్కర్ గారి చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా వివిధ విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ డా.బాబాసాహెబ్ అంబెడ్కర్ రూపొందించిన బారత రాజ్యాంగాన్నికాపాడుకోవడం మనందరి బాధ్యత అని డా.బాబాసాహెబ్ అంబెడ్కర్ ఆశయ సాధనకు మనందరం కృషి చేయాలి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డి.బి.ఎస్.ఏ వ్యవస్థాపక అధ్యక్షుడు డా.నలిగంటి శరత్ చమార్,టి.ఎస్.ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు జంపాల రాజేష్,టి.ఎస్.జె.ఏ.సి చైర్మన్ డా. రుద్రవరం లింగస్వామి,బి.ఎస్.ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు వేల్పుల సంజయ్ ,టి.ఎస్.పి జె.ఏ.సి వ్యవస్థాపక అధ్యక్షుడు వలిగొండ నర్సింహ,డి.బి.ఎస్.ఏ స్టేట్ కో ఆర్డినేటర్ జంగిలి దర్శన్,డి.ఎస్.పి విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కార్తిక్,అశోక్ యాదవ్,ఎస్.ఎస్. ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వేదాంత్ మౌర్య, టి.ఎస్.ఎఫ్.రాష్ట్ర కార్యదర్శి వేంకట్,ఆదివాసీ విద్యార్థి సంఘం అన్సర్,ఇఫ్లూ యూనివర్సిటీ విద్యార్థి సంఘాల అధ్యక్షుడు పోరిక వికాస్,ఎం.ఎన్. ఎస్ రమేష్, కల్వకుర్తి కంటెస్టెంట్ ఎం. ఎల్.ఏ, జాతీయ యూత్ పార్లమెంట్ అవార్డు గ్రహీత వినయ్ విప్లవ్, డి.బి.ఎస్.ఏ విద్యార్థి నాయకులు కాసర్ల సైదులు, అజయ్, అంజి, రవీందర్, మహేష్, సురేష్,విజయ్,అనిల్,కాందాన్ మీడియా సతీష్ తదితరులు పాల్గొన్నారు.




# ఈ నెల 9న సోనియా జన్మదినాన్ని ఘనంగా జరుపుకోవాలి

## టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్.

**తెలంగాణా వీణా హైదరాబాద్**

తెలంగాణా ఇచ్చిన సోనియా జన్మదినన్ని రాష్ట్ర స్థాయిలో ఘనంగా జరుపుకోవాలని పి సి సి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.శుక్రవారం గాంధీభవన్ లో మీడియా తో మాట్లాడారు.ఎన్ ఎస్ యూ ఐ,యూత్ కాంగ్రెస్ సేవాదళ్ మహిళ కాంగ్రెస్ నాయకులు కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని,ఇది ప్రజల పండుగ అందరి పండగ అన్నారు.విద్యార్థిని విద్యార్థులు, పరిశ్రమిక వ్యవ సాయం.మహిళా సంఘాలు పెద్ద ఎత్తన పాల్గొని అన్ని జిల్లాలో తెలంగాణా తల్లి విగ్రహా ల కాంగ్రెస్ జెండాలను ఎగురవేసి స్వీట్లు వంచుకోవాలన్నారు.ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఈ పండగ ప్రజల కోసం జరుపుకోవాలన్నారు.కే సి ఆర్ పాలన లో పదేండ్లలో అంతంత మాత్రమే నిధులిస్తే తొమ్మిది మాసల్లో డిసెంబర్ వరకు 56వెల పించెన్లు అందజేసిన ఘనత కాంగ్రెస్ దే నన్నారు.వాళ్ళు అధికారంలోకి వస్తే నట.ఏదో చేస్తేమని హామీలు.అసలు అధికారంలోకి వస్తేగదా..మీరేం చేసింర్రో ప్రజలకు తెలియదా..అన్నారు.లక్షల కోట్ల సొమ్మును కాజేసి.మల్లి ఏం మొకం పెట్టుకొని అధికారం లోకి వస్తారని ప్రశ్నించారు. సామాన్యుడి పాలన జరుగు తున్న ఈ తరుణంలో ఎన్ని ఆరోపణ లు చేసినా ఎవరికి భయపడేది లేదన్నారు. ఇందిరాగాంధీ. రాజీవ్ గాంధీ.ఏ రకంగా ప్రాణలు త్యాగం చేశారో ప్రజలకు




తెలియదా.సర్వ స్వప్నం అడ్డ గొలుగా దోచుకున్న కే సి ఆర్ కు ప్రజలే బుద్ది చెప్పాల్సి వస్తుందని మహేష్ వివరించారు. అనంతరం విలేకరులు అడిగిన ప్రశ్నలకు మహేష్ కుమార్ గౌడ్ సమాధా నం చెప్పారు.కేసీఆర్ హయాంలో సిరిసిల్ల వెళితే కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేయించిన సంఘటనను ఆయన గుర్తు చేశారు.అనంతరం బి జే పి గురించి ప్రస్తవిస్తూ మంత్రి కిషన్ రెడ్డి నా దృష్టిలో కిస్మత్ రెడ్డి.ఆయన కు కాంగ్రెస్ పై మాట్లాడె హక్కు లేదన్నారు.

# నూతన వధూవరులకు ఆశీర్వదించిన చేగుంట మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్.

**తెలంగాణ వీణ, చేగుంట, డిసెంబర్ 6**

చేగుంట సాయి బాలాజీ ఫంక్షన్ హాల్లో గంప సంజీవ్ కుమార్ తమ్ముడు గంగాధర్-భావన వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్.

ఈ కార్యక్రమంలో తోడుపునూరి నాగేష్,అయిత రఘురాములు,గణేష్, సుధాకర్ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.



# మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 68వ వర్ధంతి

**తెలంగాణ వీణ, చేగుంట, డిసెంబర్ 6**

చేగుంట మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, భారతరత్న డా,, బాబాసాహెబ్ అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా మహనీయునికి ఘన నివాళి అర్పించారు,

ఈ కార్యక్రమంలో ఎర్ర యాదగిరి,పుర్ర ఆగం,సాయిబాబా, సిరిగోజి దుర్గయ్య, స్టాలిన్ నర్సింలు, సోమ సత్యనారాయణ, చింతల భూపాల్, భోగరాజు, గాండ్ల రవీందర్, కట్ట శ్రీను,దశరథ, తదితరులు పాల్గొన్నారు,



# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం

**తెలంగాణ వీణ/ యాదగిరిగుట్ట:**

ప్రభుత్వ జూనియర్ కళాశాల యాదగిరిగుట్టలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం ఆలేర్ మొబైల్ హెల్త్ టీం-బి కు చెందిన డాక్టర్లు కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ శిబిరంలో డాక్టర్లు విద్యార్థుల ఆరోగ్య సమస్యల గురించి తెలుసుకొని మరియు వాటికి సంబంధించిన మందులను ఉచితంగా ఇవ్వడం జరిగింది మరియు ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆహార నియమాలను పాటించాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పీ. మంజుల మేడం ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రాంబాబు సార్ మరియు డాక్టర్స్ పీ. ప్రశాంత్ మరియు జి.కవితా మేడం ఫార్మసిస్ట్ సంగీత మరియు ఏఎన్ఎం అనిత కళాశాల అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మల్కాజ్గిరి బి.ఆర్.ఎస్ నేతలు ముందస్తు అరెస్టు

**తెలంగాణ ,వీణ, ,మల్కాజ్గిరి..**

శాసన సభ్యులు మాజీ మంత్రి, హరీష్ రావు, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్టు చేసిన నేపథ్యంలో శుక్రవారం మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, రాము యాదవ్, అమీనుద్దీన్, నీలం సతీష్,శ్రీకాంత్ ని మల్కాజిగిరి పోలీసు స్టేషన్ లో ముందస్తు అరెస్టు చేశారు.




# 222 సీటు వద్ద రూ. 500 కట్టలు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 6 (తెలంగాణ వీణ):**

పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఎగువ సభ లో భారీగా నగదు పట్టుబడింది. ఎంపీ అభిషేక్ సింఘ్వీ సీటు వద్ద నోట్ల కట్ట లభ్యమైనట్లు రాజ్యసభ చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖర్ తాజాగా వెల్లడించారు. సాధారణ భద్రతా తనిఖీల్లో భాగంగా శనివారం సభ వాయిదా పడిన తర్వాత సెక్యూరిటీ సిబ్బంది తనిఖీలు నిర్వహించినట్లు చైర్మన్ తెలిపారు.

# అటకెక్కిన ఆరు గ్యారంటీలు

- ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఎమ్మార్వో కు వినతి పత్రం
- శేరిలింగంపల్లి బి జె పి నాయకులు..రవి కుమార్ యాదవ్
- బి జె పి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ...సురభి రవీందర్ రావు

**తెలంగాణ వీణ - కూకట్ పల్లి....**

రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు ఆద్వర్యంలో,శేరిలింగంపల్లి నియోజకవర్గం లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందంటూ, ప్రజల్లోకి తీసుకువెళ్లే కార్యక్రమంలో బాగంగా, ఎమ్మార్వో కు వినతి పత్రం అందించేందుకు శేరిలింగంపల్లి బి జె పి నాయకుడు రవికుమార్ యాదవ్ తో కలిసి వినతి పత్రం అందించిన సురభి రవీందర్ రావు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత శాసనసభ ఎన్నికల సమయంలో ఓట్ల కోసం గెలుపే లక్ష్యంగా, అమలు కానీ హామీలు ఇచ్చి గెలిచిన, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం గడుస్తున్నప్పటికి, ఇచ్చిన హామీలలో ఒక్క పథకం కూడా ప్రజలకు నెరవేర్చలేకపోయారని. ఇచ్చిన హామీలలలో గృహలక్ష్మి, గృహ జ్యోతి, రైతు భరోసా, రైతులకు కౌలు రైతులకు మరియు వ్యవసాయ కూలీలకు లబ్ధి చేకూరుస్తాయి ఇచ్చిన హామీలు, యువ వికాసం,పదిలక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా, పేదవారికి ఇండ్ల స్థలాలు, ఉద్యమమకారులకు 250 గజాల ఇంటి స్థలాలు ఇస్తామని ఇచ్చిన హామీలు అమలుకు నోచుకో పోగా, హైడ్రా పేరుతో పేదలకు ఉన్న ఇళ్లను కూడా కూల్చివేశారని అన్నారు, నిరుద్యోగులకు నాలుగు వేల పెన్షన్స్, వికలాంగులకు ఆరు వేలు, వంట గ్యాస్ ఐదు వందలు, ఇలా ఒకటేమిటి అనేక పథకాలను నెరవేరుస్తామని ప్రజలను మభ్య పెట్టారు కాబట్టి, కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పొందుపరిచిన ప్రతి పథకము నియోజకవర్గ ప్రజలకు అందేవిధంగా మీరు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, ప్రజలకు ప్రతి పథకం అందేలా చూడమని కోరుతూ, ఈ హామీలను సకాలంలో నెరవేర్చని యెడల రాబోయే రోజుల్లో ప్రజల తరఫున ఉద్యమించి, పెద్ద ఎత్తున నిరసనలు, పోరాటాలు చేయవలసి వస్తుందని కూకట్పల్లి మండల తహసిల్దార్ కి వినతి పత్రం అందజేసిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు. అదేవిధంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో, కేవలం నాలుగు లక్షల కోట్లు అప్పుచేసి రాష్ట్రాన్ని పరిపాలించారు, మరి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 10 నెలల వ్యవధిలోనే ఏ ప్రాజెక్టులు మరియు ఏ రైతుబంధు ఇచ్చారని లక్ష కోట్లు అప్పు చేశారని ప్రశ్నించారు, ఇలా అయితే ఐదు సంవత్సరాలలో ఎన్ని లక్షల కోట్ల అప్పు చేస్తారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎల్ నరేందర్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు, నాయకులు రామరాజు, చెన్నమనేని స్రవంతి, మణి భూషణ్, కేశవరావు, కుమార్ యాదవ్, నర్సింగ్ యాదవ్, నరసింహ చారి, నవీన్ గౌడ్, భూపాల్




రెడ్డి, నరసింహ, కృష్ణంరాజు, పర్వతాల యాదవ్, ఏ రమేష్, వేణుగోపాల్, అరుణ్, గోపాల్ రావు, భాస్కర్ రెడ్డి, మల్లికార్జున్, రాజారెడ్డి, బాలకృష్ణ, సాయికుమార్, రఘు, జ్యోతి, సురేష్, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# మై హెల్త్ హాస్పిటల్ లో అడ్వాన్స్ డ్ క్యతలబ్ ప్రారంభించిన ఎమ్మెల్యే





**తెలంగాణవీణ - కూకట్ పల్లి...**

టెక్నాలజీకి అనుకూలంగా నూతన ఒరవడితో , కార్డియాలజీ విభాగంతో పాటు అడ్వాన్స్ క్యాతలాబ్ లను మై హెల్త్ హాస్పిటల్ ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కేపిహెచ్బి కాలని రోడ్ నంబర్ వన్ మై హెల్త్ హాస్పిటల్ లో, నూతంగా ఏర్పాటు చేస్తునటువంటి కార్డియాలజీ విభాగంతో పాటు గా, అడ్వాన్సుడు క్యాతలాబ్ సర్వీసులను ఎమ్మెల్సీ నవీన్ కుమార్ తో కలిసి, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రారంభించారు. అనంతరం కార్డియాలజీ విభాగాన్ని క్యాతలాబ్ పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ, గత నాలుగు సంవత్సరాలుగా వైద్య సేవలు అందిస్తూ అందరికీ అందుబాటులో ఉండే విధంగా గుండెకు సంబంధించిన పరికరాలను అమర్చుకోవడం సంతోషకరమని అదేవిధంగా పెద్ద మనసు చేసుకుని, ఆసుపత్రులు నిరుపేద కాలనీలు ఎంచుకుని ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్యం అందించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచించారు. అనంతరం మై హెల్త్ హాస్పిటల్ సీఈఓ కృష్ణ చైతన్య మాట్లాడుతూ, నూతన టెక్నాలజీతో కార్డియాలజీ, అడ్వాన్సుడు క్యాతాల్యాబ్ సర్వీసులు అందిస్తామని గత నాలుగు సంవత్సరాలుగా వైద్య సేవలు అందిస్తూ పేదవాళ్ళకి మంచి కేపిహెచ్బి లో అందరికి అందుబాటులో ఉండే విధంగా సౌకర్యాలు కల్పిస్తూ, మరో మెట్టు అధిగమించి కార్డియాలజీ విభాగం ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ , డాక్టర్ పునీత్ జూపల్లి , డాక్టర్ జయంత్ రెడ్డి , డాక్టర్ ప్రేమ్ కుమార్ , డాక్టర్ నాగచైతన్య, జిఎం అన్వేష్ మరియు పాలమూరు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ధ్వజ స్థంభం ప్రతిష్టాపన లో పాల్గొన్న బండి రమేష్

**తెలంగాణవీణ - కూకట్ పల్లి...**

బేగంపేట శ్యామ్ లాల్ బిల్డింగ్ వద్ద, స్థానిక నాయకులు రాకేష్ మరియు శ్రీనివాస్ ఆధ్వర్యంలో, విజయ గణపతి దేవాలయంలో, శుక్రవారం ధ్వజస్తంభ%శీ% ప్రతిష్టాపన కార్యక్రమం అత్యంత వైభవపేతంగా జరిగింది, ఈ కార్యక్రమానికి కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై, పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు ,శేరి సతీష్ రెడ్డి, సంజీవరావు ,రమేష్, జాన్, రమాదేవి, అరుణ్ ,నరేష్, కృష్ణారావు రేష్మ చంద్రకళ మరియు టెంపుల్ కమిటీ సభ్యులు యాదగిరి మోహన్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.





# సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షునిగా చెట్టిపల్లి అనిల్ రెడ్డి

## రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ దే ఘన విజయం

**తెలంగాణ వీణ గజ్వేల్**

యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వీర సైనికులు అయినటువంటి యువజన కాంగ్రెస్ నాయకులను టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు ఆధ్వర్యంలో ఈరోజు గెలుపొందినటువంటి యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి బోనారి రాజు లను ఈరోజు ఘనంగా సన్మానించడం జరిగింది అలాగే వీరి తోపాటు గజ్వేల్ నియోజకవర్గంలో అన్ని మండలాల ఉపాధ్యక్షులు మరియు గజ్వేల్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు ,మండల ప్రధాన కార్యదర్శులుగా ప్రధాన ,కార్యదర్శిలు గా గెలుపొందినటువంటి కరుణాకర్ రెడ్డి,నందకుమార్ ,కిషోర్ ,సమీర్ సాయికుమార్,సల్మాన్,ఉమామహేశ్వర్ రాజు సూరజ్ ,శ్రావణ్ దాసు సింగం స్వామి కొంచెం రవి ప్రభుదాస్ కిరణ్ వీరందరూ యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందిన వారందరికీ ఘనంగా సత్కరించడం జరిగింది పార్టీకి యువజన నాయకులు సీనియర్ నాయకులైన ఎన్నో ఒడిదుడుకులకు గురైన కష్టాలను ఎదుర్కొని వీరందరూ గెలిచారని కాంగ్రెస్ పార్టీ కంకణబద్ధులై రేపు రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో ప్రతి ఒక్క యువజన కాంగ్రెస్ సైనికుడు పనిచేయాలని బండారు శ్రీకాంత్ రావు పిలుపునిచ్చారు ఇట్టి కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రచార కార్యదర్శి నాయిని యాదిగిరి లీగల్ సేల్ నాయకులు గోపాలరావు గజ్వేల్ మాజీ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సర్పంచ్ కప్పరి బాను ప్రకాష్ రావు ఇన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కొమ్ము విజయ్ కుమార్ గజ్వేల్ పట్టణ అధ్యక్షులు మొనగారి రాజు ప్రవీణ్ ఎండి జానీ ప్రవీణ్ సయ్యద్ బాబా మామిడి కృష్ణ కిషోర్ రతన్ రాజు భాను జాలిగామ శ్రీనివాస్ రాజు యాదగిరి శ్రీకాంత్ వీరందరూ పాల్గొన్నారు.



యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వీర సైనికులు అయినటువంటి యువజన కాంగ్రెస్ నాయకులను టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు గారి ఆధ్వర్యంలో ఈరోజు గెలుపొందినటువంటి యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బోనారి రాజు లను ఈరోజు ఘనంగా సన్మానించడం జరిగింది అలాగే వీరి తోపాటు గజ్వేల్ నియోజకవర్గంలో అన్ని మండలాల ఉపాధ్యక్షులు మరియు గజ్వేల్ నియోజకవర్గం గజ్వేల్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు మండల ప్రధాన కార్యదర్శులుగా ప్రధాన కార్యదర్శిలు గా గెలుపొందినటువంటి కరుణాకర్ రెడ్డి నందకుమార్ కిషోర్ సమీర్ సాయికుమార్ ఉమామహేశ్వర్ రాజు సూరజ్ సల్మాన్ శ్రావణ్ దాసు సింగం స్వామి కొంచెం రవి ప్రభుదాస్ కిరణ్ వీరందరూ యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందిన వారందరికీ ఘనంగా సత్కరించడం జరిగింది పార్టీకి యువజన నాయకులు సీనియర్ నాయకులైన ఎన్నో ఒడిదుడుకులకు గురైన కష్టాలను ఎదుర్కొని వీరందరూ గెలిచారని కాంగ్రెస్ పార్టీ కంకణబద్ధులై రేపు రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో ప్రతి ఒక్క యువజన కాంగ్రెస్ సైనికుడు పనిచేయాలని బండారు శ్రీకాంత్ రావు గారు పిలుపునిచ్చారు ఇట్టి కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రచార కార్యదర్శి నాయిని యాదిగిరి లీగల్ సేల్ నాయకులు గోపాలరావు గజ్వేల్ మాజీ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సర్పంచ్ కప్పరి బాను ప్రకాష్ రావు ఇన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కొమ్ము విజయ్ కుమార్ గజ్వేల్ పట్టణ అధ్యక్షులు మొనగారి రాజు ప్రవీణ్ ఎండి జానీ ప్రవీణ్ సయ్యద్ బాబా మామిడి కృష్ణ కిషోర్ రతన్ రాజు భాను జాలిగామ శ్రీనివాస్ రాజు యాదగిరి శ్రీకాంత్ వీరందరూ పాల్గొన్నారు..



# కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

## దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**తెలంగాణ వీణ, డిసెంబర్6**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నూతనంగా ఎన్నికైన యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా యువజన కాంగ్రెస్ కు ఇటీవలె ఎన్నికలు నిర్వహించారు. బుధవారం ఎన్నికల ఫలితాలు ప్రకటించిన నేపథ్యంలో సిద్ధిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సిందం శశికాంత్ , దుబ్బాక అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు సయ్యద్ హుస్సేముద్దీన్ దుబ్బాక అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బురాని శ్రీకాంత్ , దాసరి ప్రఫుల్, జనరల్ సెక్రెటరీ బొల్ల ప్రశాంత్ దుబ్బాక నియోజకవర్గ%శీ% లోని అన్ని మండలల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులకు ఉపాధ్యక్షులు జనరల్ సెక్రెటరీ లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్బంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులను, ఉపాధ్యక్షులను, శాలువా, బొకేలతో సన్మానించి అభినందించారు. నూతన కమిటీ యువజనులు నిత్యం ప్రజల్లో ఉంటూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి యువజన కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమాల్లో దుబ్బాక నియోజకవర్గం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..





# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళి..

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**తెలంగాణ వీణ ,మల్కాజ్గిరి.**

రాజ్యాంగ నిర్మాత , భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి నివాళులర్పించారు



# మహారాష్ట్ర అసెంబ్లీ ప్రొటెం స్పీకర్గా కాళిదాస్ కొలాంబ్కర్

**ముంబై, డిసెంబర్ 6 (తెలంగాణ వీణ):**

బీజేపీ సీనియర్ నాయకుడు కాళిదాస్ కొలాంబ్కర్ మహారాష్ట్ర అసెంబ్లీ ప్రొటెం స్పీకర్ గా ప్రమాణస్వీకారం చేశారు. ఆ రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ కొలాంబ్కర్ చేత ప్రమాణస్వీకారం చేయించారు. మహారాష్ట్ర రాజ్‌భవన్‌లో ఈ ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలో కాళిదాస్ కొలాంబ్కర్ ప్రమాణస్వీకారం చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీకి కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో కొలాంబ్కర్ ప్రమాణస్వీకారం చేయించనున్నారు. ఆ తర్వాత అసెంబ్లీకి శాశ్వత స్పీకర్‌ను, డిప్యూటీ స్పీకర్‌ను ఎన్నుకోనున్నారు. కాగా మహా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, అజిత్‌పవార్ ఎన్సీపీ, ఏక్‌నాథ్ షిండే శివసేనలతో కూడిన మహాయుతి కూటమి విజయం సాధించింది. దేవేంద్ర ఫడ్నవీస్ సీఎంగా, ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ డిప్యూటీ సీఎంలుగా ప్రమాణస్వీకారాలు చేశారు. త్వరలో నూతన అసెంబ్లీ కొలువుదీరనుంది. ఈ నేపథ్యంలో ప్రొటెం స్పీకర్‌ను నియమించి ప్రమాణస్వీకారం చేయించారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి

## వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి

తెలంగాణ వీణ, మల్కాజ్గిరి..

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం అంబేద్కర్ నగర్ లోని అంబేద్కర్ విగ్రహానికి వినాయక నగర్ డివిజన్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత, అణగారినవర్గాల హక్కులకోసం, సమాజంలోని అసమానతలను రూపుమాపడానికి జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని మహిళాహక్కులకోసం పదవిని త్యాగం చేశారు అంబేద్కర్ ,చేసిన కృషిని సేవలను కొనియాడుతూ విద్య, రాజకీయ అంశాలు ముందుండి దేశ భవిష్యత్తు లో మమేకం అయినప్పుడే అంబేద్కర్ కి నిజమైన నివాళి అవుతుంది అని ప్రతి భారతీయుని బాధ్యతలను ఆమె సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వినాయక నగర్ డివిజన్ అధ్యక్షులు ఓం ప్రకాష్ , నవీన్ , సాయి సురేష్, శ్రీకాంత్,గోపాల్ , జగదీష్ చారీ తదితరులు పాల్గొన్నారు.




# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

తెలంగాణ వీణ, మల్కాజ్గిరి .

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ తెలిపారు. రాజ్యాంగం రచయిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. శుక్రవారం అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూ నగర్ మల్లికార్జున నగర్ తదితర ప్రాంతాలలో ఏర్పాటు చేసిన వర్ధంతి వేడుకలలో స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పాల్గొని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్, సిద్ధి రాములు, నరహరి, బైరు అనిల్, నగేష్ గౌడ్, మల్లేష్ యాదవ్, అనిత, వాసు, కావాలి శ్రీనివాస్, భాను, హబీబ్ తదితరులు పాల్గొన్నారు



# వాహనాల క్రమబద్ధీకరణకు స్క్రాప్ పాలసీ

**15 సంవత్సరాలు దాటిన వాహనాలకు సరికొత్త పాలసీ**

**వాయు కాలుష్యం వెదజల్లే వాహనాలపై దృష్టి**

**డీజిల్ వాహనాలపై ఆంక్షలు విధించేందుకు రంగం సిద్ధం**

**డీజిల్ బస్సులను ఔటర్ రింగ్ రోడ్డు అవతల నడిపేలా చర్యలు**

**ఎలక్ట్రిక్ ఆటోలకు మాత్రమే సిటీలో పర్మిషన్**

హైదరాబాద్, డిసెంబర్ 6(తెలంగాణ వీణ):

ఇప్పటికే మహాలక్ష్మి ఉచిత బస్సు పథకంతో ఇబ్బంది పడుతున్న ఆటోలకు ఇది మరో షాకింగ్ న్యూస్..! ఢిల్లీలో పెరిగిపోతున్న వాయు కాలుష్యాన్ని దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ప్రభుత్వ అలర్ట్ అయింది. వాయు కాలుష్యం ఎక్కువగా వెదజల్లే వాహనాల క్రమబద్ధీకరణకు కొత్త పాలసీని అమలు చేయాలని నిర్ణయించింది తెలంగాణ ప్రభుత్వం. అందులో భాగంగా 15 సంవత్సరాలు దాటిన వాహనాలకు సరికొత్త స్క్రాప్ పాలసీని తీసుకొచ్చింది. అంతేకాకుండా డీజిల్ వాహనాలను నగర శివారు ప్రాంతాలకే పరిమితం చేయాలని భావిస్తోంది. కాలుష్యం ఎక్కువగా పెరిగిపోతుడడంతో హైదరాబాద్ మహానగరంలో డీజిల్ వాహనాలపై ఆంక్షలు విధించేందుకు సిద్ధమవుతోంది రాష్ట్ర ప్రభుత్వం. అందులో భాగంగా హైదరాబాద్‌లో నడుస్తున్న ఆర్టీసీ బస్సుల్లో 90% బస్సులు డీజిల్ వాహనాలే. అందుకని డీజిల్ బస్సులను ఔటర్ రింగ్ రోడ్డు అవతలకు తరలించాలని నిర్ణయించింది. ఇక, మూడు వేల కొత్త ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేసి హైదరాబాద్‌లో తిప్పనున్నారు. ఇక, బస్సుల తర్వాత అత్యధికంగా రోడ్ల మీద నడిచే వాహనాల్లో ఆటోలు కూడా ప్రధానం. అందుకనే డీజిల్‌తో నడిచే ఆటోలను కూడా ఔటర్ రింగ్ రోడ్డు బయటకు తరలించాలని రింగ్ రోడ్డు లోపల తిరిగేందకు ఎలక్ట్రిక్ ఆటోలకు మాత్రమే పర్మిషన్ ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచిస్తుంది. ఈ విషయాన్ని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి శనివారం జరిగిన రవాణా శాఖ ఉత్సవాల్లో ప్రకటించారు. భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన గాలి అందించాలంటే కాలుష్యరహిత నగరంగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేసుకొందామని సీఎం పిలుపునిచ్చారు. ప్రత్యేకంగా హైదరాబాద్ నగరాన్ని కాలుష్యం నుంచి కాపాడాలంటే ఎట్టి పరిస్థితుల్లో డీజిల్ వాహనాలు తిరగకూడదని చెప్పారు. డీజిల్ బస్సులను ఔటర్ రింగ్ రోడ్డు వరకే పరిమితం చేయాలని సూచించారు. అలాగే డీజిల్ ఆటోలను సైతం నగర శివారులకు తరలించాలని భావిస్తున్నట్లు తెలిపారు. అయితే, ఎలక్ట్రిక్ బస్సులు వాడాలనుకోవడం సరే, కానీ ఇప్పటికే మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు స్కీం తో ఆదాయ కోల్పోయిన ఆటోలకు ఇప్పుడు డీజిల్ ఆటోలకు సిటీలో తిరగనివ్వమని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే అది కచ్చితంగా షాకింగ్ న్యూస్ అంటున్నారు. అయితే దీనిపై ఇప్పుడు ఆటో యూనియన్ ఎలా స్పందిస్తాయో చూడాలి. హైదరాబాద్ మహానగరంలో దాదాపుగా ఆటోలన్ని ఎల్పీజీ తో నడుస్తూ ఉన్నాయి. అయితే హైదరాబాద్‌లో నడుస్తున్న డీజిల్ ఆటోల సంఖ్య ఎంత అనేది తేలితే ఈ నిర్ణయం వల్ల ఆటో యూనియన్ నుంచి వ్యతిరేకత ఎంత మేర వస్తుందనేది అంచనా వేయొచ్చు..! కాలుష్యాన్ని తగ్గించాలనుకోవడం మంచి ఆలోచన. డీజిల్ వాహనాలను ఔటర్ రింగ్ రోడ్డు లోపల తిరగవద్దనుకునే ఆలోచన మంచిదే..! కానీ దానివల్ల ఆటో వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు మాత్రం నగరంలో డీజిల్ ఆటోలు తిరగకూడదని నిర్ణయం వల్ల ఇబ్బంది పడటం తప్పని పరిస్థితిలో కనిపిస్తుంది..

# బంగాళాఖాతంలో మరో అల్పపీడనం!

## తెలుగు రాష్ట్రాల్లో ప్రభావం చూపే అవకాశం- పలు ప్రాంతాల్లో జోరు వానలకు అవకాశం

హైదరాబాద్, డిసెంబర్ 6(తెలంగాణ వీణ):

దక్షిణాదిన దడ పుట్టించిన ఫెంగల్ తుపాన్ తీరం దాటడంతో అంతా హమ్మయ్య అనుకున్నారు. ఫెంగల్ తుఫాను బలహీనపడి అల్పపడీనంగా మారి అరేబియా సముద్రంలోకి ప్రవేశించింది. దీంతో ఇప్పట్లో వానలు మళ్లీ రావులే అని జనాలు సంబరపడ్డారు. కానీ ఇంతలో వాతావరణ శాఖ మరో సంచలన వార్త అందించింది. తాజాగా బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనున్నట్టు వాతావారణ శాఖ వెల్లడించింది. ఈ మేరక శుక్రవారం వాతావరణ శాఖ ప్రకటన జారీ చేసింది. దీని ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాలో వాతావరణం మేఘావృతమై ఉంటుంది. కొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షం కురుస్తుందని తెలిపింది. డిసెంబర్ 6,7 తేదీల్లో ఏర్పడే ఆవర్తనం దక్షిణ దిశగా పయనించే అవకాశం ఉన్నట్టు పేర్కొంది. అది డిసెంబర్ 7 నాటికి అల్పపీడనంగా మారనున్నట్లు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ప్రకటించింది. అది వాయువ్య దిశగా పయనించి డిసెంబర్ 12 నాటికి తమిళనాడు-శ్రీలంక తీర రేఖకు చేరుకుంటుందని అంచనా. దీని ప్రభావంతో తమిళనాడులోని దక్షిణ కోస్తా జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. చెన్నైలోని కొన్ని ప్రాంతాలు, దాని శివారు ప్రాంతాల్లో శుక్రవారం ఉరుములు, మెరుపులతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని చెన్నై వాతావరణ శాఖ తెలిపింది. డిసెంబర్ 12, 13 తేదీల్లో తమిళనాడులోని దక్షిణ కోస్తా జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని %×వీణ% అంచనా వేసింది. తీరం వెంబడి బలమైన గాలులు వీస్తాయని, సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని హెచ్చరించింది. ఈ రోజుల్లో మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని సూచించారు.కాగా ఇప్పటికే ఫెంగల్ తుఫాను ప్రభావం నుంచి నెల్లూరు, తిరుపతి, రాయలసీమ జిల్లాలు, అటు తమిళనాడు కోలుకోక ముందే తాజాగా బంగాళాఖాతంలో మరో అల్పపీడనానికి అనువైన పరిస్థితులు నెలకొనడంతో రైతులు ఆందోళ చెందుతున్నారు. ఆరుగాలం పండించిన పంట ఎక్కడ నీటపాలవుతుందోనన్న భయంతో అందిన కాడికి అమ్మేసుకుంటున్నారు. ఇక ఏపీలో నేడు, రేపు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడనున్నాయి. మరికొన్నిచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది.

# 51 గ్రామాల విలీనానికి లైన్ క్లియర్

**ఓఆర్ఆర్ పరిధిలోని గ్రామాలం విలీనానికి గ్రీన్ సిగ్నల్**

**పంచాయతీల విలీనాన్ని వ్యతిరేకిస్తూ మాజీ సర్పంచుల పిటిషన్**

**పిటిషన్‌ను కొట్టేసిన తెలంగాణ హైకోర్టు**

హైదరాబాద్, డిసెంబర్ 6(తెలంగాణ వీణ):

ఓఆర్ఆర్ పరిధిలోని గ్రామాల విలీనానికి లైన్ క్లియర్ అయింది. మున్సిపాలిటీల్లో 51 గ్రామాల విలీనానికి ప్రభుత్వం ఇచ్చిన ఆర్డినెన్స్‌కు హైకోర్టులో అడ్డంకులు తొలగిపోయాయి. పంచాయతీల విలీనాన్ని వ్యతిరేకిస్తూ.. మాజీ సర్పంచులు వేసిన పిటిషన్‌ను కొట్టేసింది హైకోర్ట్. పెద్ద అంబర్‌పేట, శంషాబాద్, నార్సింగి, తుక్కుగూడ, మేడ్చల్, దమ్మాయిగూడ, నాగారం, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట మున్సిపాలిటీల్లో 51 గ్రామాలు విలీనం కానున్నాయి. మేడ్చల్ జిల్లాలో మొత్తం 28 గ్రామాలు ఏడు మున్సిపాలిటీల్లో విలీనం చేస్తున్నారు. అలాగే రంగారెడ్డి జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల్లో 12 గ్రామాలు, సంగారెడ్డి జిల్లాలో రెండు మున్సిపాలిటీల్లో 11గ్రామాలు విలీనం కానున్నాయి. ఈ గ్రామాలన్నీ కూడా ఔటర్ రింగు రోడ్డుకు అనుకున్న గ్రామాలే. శివారు గ్రామాలు మున్సిపాలిటీల్లో విలీనం తర్వాత వీటన్నింటినీ గ్రేటర్‌లో కలిపే అవకాశం ఉంది. పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీలో బాచారం, గౌరెల్లి, తారామతిపేట పంచాయతీలు విలీనం కానున్నాయి. శంషాబాద్ మున్సిపాలిటీలో.. బహదూర్‌గూడ, పెద్దగోల్కొండ, చిన్నగోల్కొండ, హమీదుల్లానగర్, రషీద్ గూడ, ఘంసీమిగూడ విలీనం అవుతాయి. నార్సింగి మున్సిపాలిటీలో మీర్జాగూడ గ్రామపంచాయతీ విలీనం కానుంది. తుక్కుగూడ మున్సిపాలిటీలో హర్షగూడ గ్రామపంచాయతీ.. మేడ్చల్ మున్సిపాలిటీలో పూడూరు, రాయిలాపూర్ గ్రామపంచాయతీలు విలీనమవుతాయి. దమ్మాయిగూడ మున్సిపాలిటీలో.. కీసర, యాద్గిరిపల్లి, అంకిరెడ్డిపల్లి, చీర్యాల, నర్సపల్లి, తిమ్మాయిపల్లి గ్రామాలు కలవనున్నాయి. నాగారం మున్సిపాలిటీలో బోగారం, గోదాముకుంట, కరీంగూడ, రాంపల్లి దాయార గ్రామాలు విలీనమవుతాయి. పోచారం మున్సిపాలిటీలో.. వెంకటాపూర్, ప్రతాపసింగారం, కొర్రెముల, కాచివానిసింగారం, చౌదరిగూడ విలీనం కానున్నాయి. ఘట్‌కేసర్ మున్సిపాల్టీలో.. అంకుషాపూర్, ఔషాపూర్, మాదారం, ఏదులాబాద్, ఘనాపూర్, మర్పల్లిగూడ విలీనమవుతాయి. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో మునీరాబాద్, గౌడవెల్లి పంచాయతీలు, తూంకుంట మున్సిపాలిటీలో.. బొంరాసిపేట, శామీర్ పేట, బాబాగూడ పంచాయతీలు విలీనం కానున్నాయి. విలీన ప్రక్రియతో రెండు, మూడునెలల్లో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలు ఇక్కడి గ్రామాల్లో జరిగే అవకాశం లేదు. ప్రస్తుతం కొనసాగుతున్న మున్సిపాలిటీల పదవీకాలం కూడా వచ్చే ఏడాది జనవరితో పూర్తికానుంది.

# ఢిల్లీలో గాలిలో నాణ్యత కొద్దిగా బెటర్

## నిబంధనలతో మారుతున్న వాతావరణం




న్యూఢిల్లీ, డిసెంబర్ 6 (తెలంగాణ వీణ):

దేశ రాజధాని ఢిల్లీలో గాలి నాణ్యత మెరుగుపడింది. ఇటీవలే రాజధాని ప్రాంతంలో గాలి కాలుష్యం తీవ్ర స్థాయికి చేరిన విషయం తెలిసిందే. ఒకానొక సమయంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ఏకంగా 500 మార్క్‌ను దాటింది. దీంతో కాలుష్య నియంత్రణకు గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్-4 నిబంధనలు విధించారు. ఈ నిబంధనలు కాస్త సత్ఫలితాలనిచ్చాయి. ప్రస్తుతం రాజధానిలో గాలి నాణ్యత చాలా వరకూ మెరుగుపడింది. శుక్రవారం ఉదయం 7 గంటల సమయంలో గాలి నాణ్యత మోడరేట్ కేటగిరీలో నమోదైంది. ఏక్యూఐ లెవల్స్ 183గా నమోదైంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి డేటా ప్రకారం.. చాందినీ చౌక్, ఐటీవో ప్రాంతాల్లో ఏక్యూఐ 183గా రికార్డైంది. ఓఖ్లా ఫేజ్-2లో 168, జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం ప్రాంతంలో 159, పట్పర్గంజ్‌లో 195, ఆయా నగర్‌లో 115, లోధి రోడ్డులో 124, ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ టెర్మినల్ -3 వద్ద 137గా ఏక్యూఐ నమోదైంది. అదే సమయంలో కొన్ని ఎయిర్ మానిటరింగ్ స్టేషన్లలో గాలి నాణ్యత పూర్ కేటగిరీలో నమోదైంది. ఆనంద్ విహార్‌లో 246, వాజీపూర్‌లో 208, ఆర్కేపురంలో 204, రోహిణిలో 217, పంజాబీ భాగ్‌లో 212, ముంద్కాలో 244తో పూర్ కేటగిరీలో ఏక్యూఐ నమోదైంది. గాలి నాణ్యత సున్నా నుంచి 50 మధ్య ఉంటే బాగా ఉన్నట్టు అర్థం. 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తికరమైనదని, 101 నుంచి 200 వరకు ఉంటే మితమైన నాణ్యత, 201 నుంచి 300 ఉంటే తక్కువ నాణ్యత అని, 301 నుంచి 400 వరకు ఉంటే చాలా పేలవమైనదని, 401 నుంచి 500 ఉంటే ప్రమాదకరస్థాయిగా పరిగణిస్తారు.ప్రస్తుతం ఢిల్లీ ఎన్‌సీఆర్ పరిధిలో వాయుకాలుష్యం మెరుగుపడటంతో ఆంక్షలు సడలించారు. కాలుష్యాన్ని అరికట్టేందుకు తీసుకున్న చర్యలపై సుప్రీంకోర్టు శనివారం విచారణ చేటప్టింది. కాలుష్యం మెరుగుపడటంతో జీఆర్ఏపీ-4 ఆంక్షల సడలింపునకు అనుమతి ఇచ్చింది. సుప్రీం అనుమతితో రాజధానిలో శుక్రవారం నుంచి పాఠశాలలు తెరచుకున్నాయి. ఢిల్లీ ఎన్‌సీఆర్ ప్రాంతంలో పాఠశాలలను పునఃప్రారంభిస్తున్నట్లు ఢిల్లీ ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు శనివారం ఉత్తర్వులు జారీ చేసింది.

# ప్రయాగ్‌రాజ్ మహాకుంభ మేళాకు రేవంత్ రెడ్డికి ఆహ్వానం

హైదరాబాద్, డిసెంబర్ 6(తెలంగాణ వీణ):

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉత్తరప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య ప్రయాగ్ రాజ్ కుంభమేళాకు ఆహ్వానించారు. వచ్చే ఏడాది జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు అలహాబాద్‌లో మహాకుంభమేళా జరగనుంది. ప్రతి 12 ఏళ్లకు ఒకసారి నిర్వహించే కుంభమేళా సందర్భంగా పవిత్ర నదుల్లో స్నానం చేయడం మంచిదని భక్తులు భావిస్తారు. ఈ క్రమంలో హైదరాబాద్ వచ్చిన యూపీ ఉప ముఖ్యమంత్రి... తెలంగాణ సీఎంను జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో కలిసి ఈ మహాకుంభమేళాకు ఆహ్వానించారు. హిందూ క్యాలెండర్ ప్రకారం ప్రతి పన్నెండేళ్లకోసారి మాఘమాసంలోని అమావాస్య రోజున బృహస్పతి మేషరాశిలోకి ప్రవేశించినప్పుడు కుంభమేళా జరుపుకుంటారు.

G9 TV
తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రద్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024



తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# క్రీడలు

07 శనివారం, డిసెంబర్ 2024





## ఆసియా కప్ 2024 టోర్నీలో ఫైనల్ చేరిన భారత యువ జట్టు

అండర్ 19 ఆసియా కప్ 2024 టోర్నీ భారత యువ జట్టు ఫైనల్ చేరింది. శ్రీలంక అండర్ 19 జట్టుతో శుక్రవారం జరిగిన రెండో సెమీఫైనల్లో భారత అండర్ 19 జట్టు 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. టీమిండియా యువ సెన్సేషన్, 13 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ(36 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్స్‌లతో 67) మరోసారి విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన శ్రీలంక 46.2 ఓవర్లలో 173 పరుగులకు కుప్పకూలింది. శ్రీలంక బ్యాటర్లలోలాక్విన్ అబే సింఘే(110 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 69) హాఫ్ సెంచరీతో రాణించగా.. శారుజన్ షణ్ముగనాథన్(78 బంతుల్లో 2 ఫోర్లతో 42) పర్వాలేదనిపించాడు. భారత బౌలర్లలో చేతన్ శర్మ(3/34) మూడు వికెట్లు తీయగా.. కిరణ్, ఆయుష్ మాత్రే రెండేసి వికెట్లు పడగొట్టారు. యుధజిత్ గుహ, హార్దిక్ రాజ్‌కు చెరో వికెట్ దక్కింది. అనంతరం భారత అండర్ 19 జట్టు 21.4 ఓవర్లలోనే 3 వికెట్లకు 175 పరుగులు చేసి 170 బంతులు మిగిలి ఉండగానే విజయాన్నందుకుంది. వైభవ్ సూర్యవంశీతో పాటు ఆయుష్ మాత్రే(28 బంతుల్లో 7 ఫోర్లతో 34) రాణించాడు. కెప్టెన్ మహమ్మద్ అమాన్(26 బంతుల్లో 2 ఫోర్లతో 25 నాటౌట్) విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు. శ్రీలంక బౌలర్లలో విహాస్, విరన్, ప్రవీణ్ తలో వికెట్ తీసారు. 13 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ మరోసారి 5 సిక్సర్లతో అలరించాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో రూ. 1.10 కోట్లు పలికి అందరి దృష్టిని ఆకర్షించిన వైభవ్ సూర్యవంశీ.. ఈ టోర్నీ తొలి రెండు మ్యాచ్‌ల్లో విఫలమయ్యాడు. పాకిస్థాన్‌తో తొలి మ్యాచ్‌లో ఒక్క పరుగే చేసిన ఈ చోటా సూరీడు.. జపాన్‌తో 23 పరుగులకే వెనుదిరిగాడు. యూఏఈతో జరిగిన మూడో మ్యాచ్‌లో మాత్రం తన అసలు సిసలు బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. 46 బంతుల్లో 3 ఫోర్లు, 6 సిక్స్‌లతో 76 పరుగులతో అజేయంగా నిలిచాడు. శ్రీలంకతో జరిగిన సెమీఫైనల్లో అదే జోరు కనబర్చాడు. రాజస్థాన్ రాయల్స్ ఈ చోటా సూరీడుని కొనుగోలు సిన విషయం తెలిసిందే. 13 ఏళ్ల వయసులోనే ఐపీఎల్ వేలంలో అమ్ముడైన ఆటగాడిగా ఈ బీహార్ కుర్రాడు రికార్డ్ సాధించాడు. అంతేకాకుండా అండర్ 19 క్రికెట్ చరిత్రలోనే అతి పిన్నవయస్కుడిగా కూడా
నిలిచాడు. డిసెంబర్ 10న దుబాయ్ వేదికగా జరిగే ఫైనల్లో బంగ్లాదేశ్ జట్టుతో భారత్ తలపడనుంది. పాకిస్థాన్‌తో జరిగిన తొలి సెమీఫైనల్లో ఆ జట్టు

## కొంతమంది కామెంటేటర్లు జట్టును తప్పుగా అర్థం చేసుకున్నారు

### జట్టు చీలిక పుకార్లపై కెప్టెన్ పాట్ కమిన్స్ స్పష్టత

ఆస్ట్రేలియా క్రికెట్ జట్టులో చీలిక పుకార్లపై వస్తున్న వార్తలపై కెప్టెన్ పాట్ కమిన్స్ స్పష్టతనిచ్చారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఆ పుకార్లలో ఏ మాత్రం నిజం లేదని, జట్టు చుట్టూ ఉన్న పరిసరాలు అద్భుతంగా ఉన్నాయని తెలిపారు. పెర్త్ టెస్టులో 3వ రోజు అనుభవజ్ఞుడైన పేసర్ జోష్ హాజిల్‌వుడ్ చేసిన ఒక వ్యాఖ్య కారణంగా ఆస్ట్రేలియా డ్రెస్సింగ్ రూమ్‌లో విభజన ఉందన్న ఊహాగానాలు మొదలయ్యాయి. హాజిల్‌వుడ్ మాట్లాడుతూ, "బ్యాటర్‌లలో ఎవరికైనా ఆ ప్రశ్న అడగండి. నేను ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నాను. ఫిజియోతో కొన్ని చికిత్సలు చేసుకుంటున్నాను. తదుపరి టెస్టుపై దృష్టి పెట్టాను," అని అన్నారు. ఈ వ్యాఖ్యలపై స్పందించిన కమిన్స్, "జట్టు చాలా బాగా ఉంది. కొంతమంది కామెంటేటర్లు జట్టును తప్పుగా అర్థం చేసుకున్నారు. టీమ్ అందరి మద్దతుతో పటిష్టంగా ఉంది. జట్టులో ఏ విభజన లేదని స్పష్టం చేస్తున్నాను," అని అన్నారు. భారత జట్టుతో జరిగిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ మొదటి టెస్టులో, ఆస్ట్రేలియా తక్కువ స్కోరుకే ఆలౌటైనప్పటికీ, భారత్ విజృంభించి 295 పరుగుల తేడాతో విజయాన్ని సాధించింది. ఈ నేపథ్యంలో, రెండో టెస్టుకు ఆస్ట్రేలియా పేసర్ జోష్ హాజిల్‌వుడ్ గాయం కారణంగా ఆడలేకపోతుండటంతో, స్కాట్ బోలాండ్‌ను జట్టులో చేర్చారు.

## మరోసారి తన బలహీతను బయటపెట్టిన కోహ్లీ

ఆస్ట్రేలియాతో ఐదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా అడిలైడ్ వేదికగా జరుగుతున్న పింక్ బాల్ టెస్ట్‌లో టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ(7) తీవ్రంగా నిరాశపరిచాడు. మరోసారి తన బలహీతను బయటపెట్టిన కోహ్లీ.. స్లిప్‌లో స్టీవ్ స్మిత్‌కు సునాయస క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ డెలివరీని వెంటాడి మూల్యం చెల్లించుకున్నాడు. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్ట్‌లో సెంచరీతో ఆకట్టుకున్న కోహ్లీ..పింక్ బాల్ టెస్ట్‌లో మాత్రం దారుణంగా విఫలమయ్యాడు. విరాట్ కోహ్లీ ఔటవ్వడంపై టీమిండియా మాజీ క్రికెటర్, ప్రముఖ కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్ సోషల్ మీడియా వేదికగా స్పందించాడు. ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ బాల్స్ ఆడటంలో కోహ్లీ ఇబ్బంది పడుతున్నాడని, ఈ బలహీనతను అధిగమించేందుకు కూడా ప్రయత్నించడం లేదని పేర్కొన్నాడు. ఈ బలహీనత కారణంగానే టెస్ట్‌ల్లో కోహ్లీ యావరేజ్ తగ్గిందని అభిప్రాయపడ్డాడు. 'విరాట్ కోహ్లీ బ్యాటింగ్ యావరేజ్ దిగజారడానికి ప్రధాన కారణం ఒకటి ఉంది. అంతకుముందు 50 ప్లస్ ఉండే అతని యావరేజ్ 48కి పడిపోయింది. ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ డెలివరీలను ఆడే బలహీనత కోహ్లీని వెంటాడుతోంది. మరీ ముఖ్యంగా.. ఆ బలహీనత నుంచి బయటపడేందుకు కూడా కోహ్లీ ప్రయత్నించకపోవడం అతని మొండితనంలా అనిపిస్తోంది.'అని మంజ్రేకర్ ట్వీట్ చేశాడు. విరాట్ కోహ్లీ టెస్ట్ గణంకాలకు సంబంధించిన పోస్ట్‌లు కూడా నెట్టింట వైరల్‌గా మారాయి. ఈ ఏడాది కోహ్లీ ఒక సెంచరీతో పాటు హాఫ్ సెంచరీ మాత్రమే చేశాడు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా.. తొలి ఇన్నింగ్స్‌లో 180 పరుగులకు ఆలౌటైంది. యువ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి(54 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లతో 42) విధ్వంసకర బ్యాటింగ్‌తో ఆదుకోవడంతో భారత్ గౌరవప్రదమైన స్కోర్ చేయగలిగింది. కేఎల్ రాహుల్(64 బంతుల్లో 6 ఫోర్లతో 37), శుభ్‌మన్ గిల్(51 బంతుల్లో 5 ఫోర్లతో 31) పర్వాలేదనిపించారు. ఆస్ట్రేలియా బౌలర్లలో మిచెల్ స్టార్క్(6/48) ఆరు వికెట్లతో భారత్ పతనాన్ని శాసించాడు. ప్యాట్ కమిన్స్, స్కాట్ బోలాండ్ రెండేసి వికెట్లు తీసారు. కోహ్లీతో పాటు యశస్వి జైస్వాల్(0), రోహిత్ శర్మ(3) దారుణంగా విఫలమయ్యారు.





## చరిత్ర సృష్టించిన మిచెల్ స్టార్క్

అడిలైడ్ వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న డే/నైట్ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 44.1 ఓవర్లలో 180 పరుగులకు ఆలౌటైంది. నితీశ్ కుమార్ రెడ్డి (42బీ 54 బంతుల్లో, 3 ఫోర్లు, 3 సిక్సర్లు) టాప్ స్కోరర్. కేఎల్ రాహుల్ (37బీ 64 బంతుల్లో, 6 ఫోర్లు), శుభ్‌మన్ గిల్ (31బీ 51 బంతుల్లో, 5 ఫోర్లు), రవిచంద్రన్ అశ్విన్ (22బీ 22 బంతుల్లో, 3 ఫోర్లు), రిషభ్ పంత్ (21బీ 35 బంతుల్లో, 2 ఫోర్లు) రాణించారు. మిగిలిన బ్యాటర్లూ ఎవరూ రెండంకెల స్కోరు అందుకోలేకపోయారు. యశస్వీ జైస్వాల్, హర్షిత్ రాణా, జస్‌ప్రీత్ బుమ్రా డకౌటయ్యారు. ఆస్ట్రేలియా బౌలర్లలో మిచెల్ స్టార్క్ (6/48) ఆరు వికెట్లతో విజృంభించాడు. ప్యాట్ కమిన్స్ (2/41), స్కాట్ బొలాండ్ (2/54) చెరో రెండు వికెట్లు తీశారు. అయితే ప్రధాన బ్యాటర్లు వికెట్లు తీసి టీమిండియాను దెబ్బకొట్టిన స్టార్క్ అరుదైన ఘనత సాధించాడు. పింక్ బాల్ టెస్టుల్లో అయిదు వికెట్ల ఘనతను నాలుగు సార్లు సాధించిన ఏకైక బౌలర్‌గా చరిత్ర సృష్టించాడు.డే/నైట్ టెస్టుల్లో ఓ ఇన్నింగ్స్‌లో ఏ బౌలర్ రెండు కంటే ఎక్కువ సార్లు అయిదు వికెట్లను సాధించలేకపోయాడు. కానీ స్టార్క్ ఏకంగా నాలుగు సార్లు ఈ ఘనత సాధించాడు. కాగా, భారత్‌పై ఓ ఇన్నింగ్స్‌లో అయిదు వికెట్లు పడగొట్టడం స్టార్క్‌కు ఇదే తొలిసారి. కాగా, స్టార్క్ ఓవరాల్‌గా తన టెస్టు కెరీర్‌లో అత్యుత్తమ గణాంకాలు నమోదు చేశాడు. 14.1 ఓవర్లు బౌలింగ్ చేసిన స్టార్క్ 48 పరుగులే ఇచ్చి ఆరు వికెట్లు పడగొట్టాడు. అంతకుముందు 2016లో శ్రీలంకపై 50 పరుగులిచ్చి ఆరు వికెట్లు పడగొట్టిన రికార్డు తన అత్యుత్తమంగా ఉండేది.

## అభిమానులకు రిప్లై ఇవ్వడంలో వార్నర్ ప్రత్యేకం

సోషల్ మీడియాలో తమ అభిమాన క్రికెటర్ నుండి ప్రతిస్పందన కోసం కొన్ని రోజులపాటు నిరీక్షించటం అభిమానులకు కొత్తేమీ కాదు. కానీ, కొంతమంది అభిమానులు తమ తపనను ట్వీట్ల రూపంలో ప్రదర్శించి, వారి లక్ష్యాన్ని సాధిస్తారు. ఇటీవలి ఘటనలో, డేవిడ్ వార్నర్ రిప్లై ఒక భారతీయ అభిమాని కోరికను తీర్చడం అందరినీ ఆకర్షించింది. ఐపీఎల్ 2025 వేలంలో డేవిడ్ వార్నర్ అమ్ముడుపోకపోవడం అభిమానులకు పెద్ద షాక్ ఇచ్చింది. గతంలో సన్‌రైజర్స్ హైదరాబాద్, ఢిల్లీ క్యాపిటల్స్‌కు ప్రాతినిధ్యం వహించిన వార్నర్, ఐపీఎల్‌లో అద్భుతమైన ఫామ్ కలిగిన ఆటగాడు. కానీ ఈసారి వేలంలో అతనికి ఎవరూ కొనుగోలు చెయ్యకపోవడం అందరికి ఆశ్చర్యం కలిగించింది. అయితే, ఆస్ట్రేలియన్ స్టార్ క్రికెటర్‌పై అభిమానులు చూపే ప్రేమ ఏమాత్రం తగ్గలేదు. తన అభిమాన క్రికెటర్ డేవిడ్ వార్నర్ నుండి రిప్లై రావడానికి ప్రయత్నిస్తున్న %జతీఱఞఎ=ఖుుయి%బి45 అనే ట్విట్టర్ వినియోగదారు, వార్నర్‌ను ట్యాగ్ చేస్తూ ట్వీట్ చేశారు: అన్ని ఫార్మాట్లలో అత్యుత్తమ ఓపెనర్లలో ఒకరురిప్లై ఇచ్చే వరకు ట్వీట్ చేస్తూనే ఉంటాను??" అని ప్రకటించారు. అందరినీ ఆశ్చర్యపరుస్తూ, డేవిడ్ వార్నర్ వెంటనే ప్రతిస్పందిస్తూ, "హాయ్" అంటూ తన అభిమానిని ఆనందపరిచాడు. ఈ సరళమైన స్పందనతో అభిమాని సంతోషంతో చిందులు వేసాడు. వార్నర్ రిప్లై సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. నెటిజన్లు తమ అభిప్రాయాలతో స్పందించి, కామెంట్ల విభాగాన్ని నింపేశారు. కొంతమంది వార్నర్‌ను "అత్యుత్తమ ఓపెనర్"గా కొనియాడగా, మరికొందరు ఐపీఎల్‌లో అతని గైర్హాజరీని చర్చించారు. కొందరు అయితే, "పుష్ప 2ంలో అల్లు అర్జున్‌తో కలిసి అతిథి పాత్రలో కనిపిస్తాడనే పుకార్లను కూడా ప్రస్తావించారు.ఇదీ తొలిసారి కాదు, డేవిడ్ వార్నర్ ఈ తరహా స్పందనల ద్వారా తన అభిమానుల గుండెల్లో చోటు సంపాదించుకున్నాడు. గతంలో కూడా అతను 23 రోజులపాటు ఎదురు చూసిన ఓ అభిమాని ట్వీట్‌కు స్పందించి, అభిమానుల మన్ననలు పొందాడు. ప్రస్తుతం భారత్-ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ 2024-25లో రెండో టెస్ట్ అడిలైడ్‌లో పింక్-బాల్‌తో జరగనుంది. పింక్ బంతి టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్లలో డేవిడ్ వార్నర్ ఒకరు. 17 ఇన్నింగ్స్‌లో 47.06 సగటుతో 753 పరుగులు చేసిన వార్నర్ ఈ ఫార్మాట్‌లో తన ప్రత్యేకతను నిరూపించాడు.వార్నర్ తన ఆటతీరుతోనే కాకుండా, తన అభిమానులందరికీ ప్రత్యేకమైన స్థానాన్ని కల్పించడంలో కూడా మాస్టర్. "హాయ్" అన్న చిన్న మాటతోనే ఆయన తమ అభిమాన గుండెల్లో చిరస్మరణీయుడై నిలుస్తాడు.





## పింక్ బాల్ టెస్ట్‌లో తేలిపోయిన టీమిండియా

### విధ్వంసకర బ్యాటింగ్‌తో ఆడుకున్న నితీష్ కుమార్ రెడ్డి

### తొలి ఇన్నింగ్స్‌లో 180 పరుగులు

### భారీ స్కోరు దిశగా ఆస్ట్రేలియా..

ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో అడిలైడ్ వేదికగా జరుగుతున్న రెండో టెస్టులో టీమిండియా తొలి రోజు తేలిపోయింది. మొదట బ్యాటింగ్ లో విఫలమైన భారత్.. ఆ తర్వాత బౌలింగ్ లో కూడా పస చూపలేకపోయింది. దాంతో తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ లో 33 ఓవర్లలో వికెట్ నష్టపోయి 86 పరుగులు చేసింది. ప్రస్తుతం మరో 94 పరుగులు వెనుకబడి ఉంది. మార్నస్ లబుషేన్ (67 బంతుల్లో 20 నాటౌట్‌బీ 3 ఫోర్లు), నాథన్ మెక్ స్వీని (97 బంతుల్లో 38 నాటౌట్‌బీ 6 ఫోర్లు) క్రీజులో ఉన్నారు. వీరిద్దరు అజేయమైన రెండో వికెట్ కు 62 పరుగులు జోడించారు. ఉస్మాన్ ఖవాజ (13) వికెట్ ను భారత బౌలర్లు సాధించారు. అంతకుముందు టీమిండియా బ్యాటర్లు తేలిపోయారు. మరోసారి తెలుగు తేజం, యువ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి(54 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లతో 42) విధ్వంసకర బ్యాటింగ్‌తో ఆదుకోవడంతో టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 180 పరుగులు చేయగలిగింది.నితీష్ కుమార్ రెడ్డితో పాటు కేఎల్ రాహుల్(64 బంతుల్లో 6 ఫోర్లతో 37), శుభ్‌మన్ గిల్(51 బంతుల్లో 5 ఫోర్లతో 31) పర్వాలేదనిపించారు. విరాట్ కోహ్లీ(7), రోహిత్ శర్మ(3) దారుణంగా విఫలమయ్యారు. ఆస్ట్రేలియా బౌలర్లలో మిచెల్ స్టార్క్(6/48) ఆరు వికెట్లతో భారత్ పతనాన్ని శాసించాడు. ప్యాట్ కమిన్స్, స్కాట్ బోలాండ్ రెండేసి వికెట్లు తీసారు. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. మిచెల్ స్టార్క్ వేసిన ఇన్నింగ్స్ ఫస్ట్ బాల్‌కే యశస్వి జైస్వాల్ ఎల్బీగా వెనుదిరిగాడు. దాంతో భారత్ పరుగుల ఖాతా తెరవకుండానే వికెట్ కోల్పోయింది. క్రీజులోకి వచ్చిన శుభ్‌మన్ గిల్‌తో కలిసి మరో ఓపెనర్ కేఎల్ రాహుల్ ఆచితూచి ఆడాడు.





## ఓటీటీలోకి కంగావా ఓలుక్కేయండి మరీ..!



సూర్య హీరోగా శివ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కంగువా' ఫాంటసీ యాక్షన్ ఫిల్మ్‌గా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ చిత్రం ప్రస్తుతం ఓటీటీలో స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. డిసెంబరు 8న ఈ మూవీ అమెజాన్ ప్రైమ్ వేదికగా అందుబాటులోకి రానుంది. ఈ మేరకు ప్రైమ్ వీడియో ఎక్స్ వేదికగా పోస్టర్‌ను పంచుకుంది. తెలుగుతోపాటు హిందీ, కన్నడ, తమిళం, మలయాళ భాషల్లో ఇది అందుబాటులో ఉండనున్నట్లు తెలుస్తోంది. విశాపటానీ కథానాయికగా నటించిన ఈ చిత్రంలో బాబీదేవోల్ విలన్‌గా కనిపించారు. ఫ్రాన్సిస్ (సూర్య) గోవాలో ఓ బౌంటీ హంటర్. పోలీసులు కూడా చేయలేని పనుల్ని చేసి, అందుకుగానూ వాళ్ల నుంచి డబ్బు తీసుకుంటూ కాలం గడుపుతుంటాడు. ఏంజెలా (దిశా పటానీ)దీ ఇదే పని. ఒకప్పుడు వీరిద్దరూ ప్రేమికులే. ఆ తర్వాత విడిపోయి ఎవరి దారులు వాళ్లు చూసుకుంటారు. ఫ్రాన్సిస్, తన స్నేహితుడు (యోగిబాబు)తో కలిసి ఓ బౌంటీ హంటింగ్ పనిపై ఉన్నప్పుడే జీటా అనే బాలుడిని కలుసుకుంటారు. ఫ్రాన్సిస్, జీటా కలుసుకోగానే ఇద్దరికీ ఏదో తెలియని సంబంధం ఉన్న భావన కలుగుతుంది. ఆ తర్వాత ఆ బాలుడి ప్రాణానికి ప్రమాదం ఉందని అర్థమవుతుంది. మరి జీటాని కాపాడటానికి ఫ్రాన్సిస్ ఎలాంటి సాహసాలు చేశాడు. ఈ జీటాని వెంటాడుతున్నది ఎవరు? ఫ్రాన్సిస్, జీటా, 1070 సంవత్సరాల నాటి ప్రణవకోన యువరాజు కంగువా (సూర్య)కి మధ్య సంబంధం ఏమిటి? తదితర విషయాలు తెలియాలంటే సినిమాపై ఓ లుక్కేయాల్సిందే!

## షారుఖ్‌ఖాన్ రికార్డు బద్దలుకొట్టిన అల్లుఅర్జున్

అల్లు అర్జున్ –సుకుమార్ కాంపౌండ్ నుంచి వచ్చిన మోస్ట్ ఎవెయిటెడ్ ఫ్రాంఛైజీ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్. ఈ పాన్ ఇండియా సినిమా తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదలై రికార్డుల వేట మొదలుపెట్టింది. పుష్ప 2 ది రూల్ రిలీజైన అన్ని సెంటర్లలో దాదాపు హౌస్‌ఫుల్ షోలతో విజయవంతంగా స్ర్కీనింగ్ అవుతోంది. ఇప్పటికే ఓపెనింగ్ డేన నైజాం ఏరియాలో ఈ చిత్రం రూ.30 కోట్లు షేర్ రాబట్టి.. ఆర్ఆర్ఆర్ (రూ.23.38 కోట్లు)పై ఉన్న రికార్డును అధిగమించినట్టు వార్తలు వచ్చాయి. తాజాగా మరో అరుదైన ఫీట్‌ను ఖాతాలో వేసుకుందని బీటౌన్ సర్కిల్ కథనం. జవాన్ ఫస్ట్ డే రూ.65 కోట్లు వసూళ్లు రాబట్టగా.. పుష్ప 2 రూ.67 కోట్లతో రికార్డ్‌ను బీట్ చేసి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. ఈ లెక్కన పుష్ప 2 బాక్సాఫీస్ రికార్డుల మోత ఖాయమని పుష్పరాజ్ చెప్పకనే చెబుతున్నాడు. మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో తెరకెక్కించిన సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్,

## శ్రీశైలం మల్లికార్జునస్వామిని దర్శించుకున్న నాగచైతన్య, శోభిత దంపతలు

అక్కినేని నాగచైతన్య, శోభిత ధూళిపాళ్ల వివాహ బంధంతో ఒక్కటైన విషయం తెలిసిందే. బుధవారం రాత్రి హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో వీరి వివాహ అంగరంగ వైభవంగా జరిగింది. తాజాగా నూతన జంట శ్రీశైలం పుణ్యక్షేత్రాన్ని సందర్శించారు. అక్కినేని నాగార్జునతో కలిసి చైతూ–శోభిత జంట శుక్రవారం శ్రీశైలం వెళ్లారు. భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారికి రుద్రాభిషేకం నిర్వహించారు. ఉదయం ఆలయానికి చేరుకున్న వీరికి అర్చకులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం పండితులు వేదాశీర్వచనం చేశారు.





## అజిత్ స్పీడ్‌కు బ్రేక్ వేసిన హాలీవుడ్

కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. మగిజ్ తిరుమేని దర్శకత్వంలో తెరక్కుతున్న సినిమా 'విదాముయార్చి'. 62గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో త్రిష కృష్ణన్ హీరోయిన్. ఈ సినిమాను లైకా ప్రొడక్షన్స్ సంస్థ నిర్మిస్తోంది. ఇందులో ఆరవ్, అర్జున్, రెజీనా, సంజయ్ దత్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇటీవల ఈ సినిమా టీజర్ రిలీజైన విషయం తెలిసిందే. దీనికి మంచి స్పందన కూడా వచ్చింది. ఇక సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకి తీసుకురావడమే బాకీ అనుకున్నారు. ఈ నేపథ్యంలోనే ఓ హాలీవుడ్ నిర్మాణ సంస్థ మేకర్స్ కి ఝలక్ ఇచ్చింది. ఇంతకీ ఏమైందంటే.. కోలీవుడ్ టాప్ హీరో అజిత్ కుమార్ లేటెస్ట్ ఫిల్మ్ 'విదాముయార్చి' సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకి వచ్చేందుకు సిద్ధమైంది. అయితే ఈ సినిమా హాలీవుడ్ మూవీ 'బ్రేక్ డౌన్'కి కాపీ అంటూ ఆ సినిమా ప్రొడ్యూసర్స్ లీగల్ పోరుకు సిద్ధమయ్యారు. దీంతో ఈ సినిమా విడుదలపై సందిగ్ధం ఏర్పడింది. ఒరిజినల్ మేకర్స్ నుండి ఎలాంటి పర్మిషన్స్ తీసుకోకుండా లైకా సంస్థ ఈ సినిమాని తెరకెక్కించడంపై పారామౌంట్ నిర్మాణ సంస్థ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇక ఈ సినిమా టీజర్‌ను గమనిస్తే.. హీరో అజిత్ కుమార్ డిఫరెంట్ అవతార్‌లో కనిపిస్తున్నారు. ప్రపంచమంతా నిన్ను నమ్మకపోయినా పరవాలేదు.. నిన్ను నువ్వు నమ్ముకో.. అనే కాన్సెప్ట్‌తో యాక్షన్ బేస్డ్ మూవీగా ఈ సినిమా తెరకెక్కినట్లుగా ఈ టీజర్ చూస్తుంటే తెలుస్తోంది.



## రూమర్స్‌కు చెక్ పెట్టిన ఐశ్వర్య.. అభిషేక్ ఒకే ఫ్రేమ్‌లో ఇద్దరు

బాలీవుడ్ స్టార్ జంట ఐశ్వర్య రాయ్, అభిషేక్ బచ్చన్ విడాకులు తీసుకోబోతున్నారంటూ గత కొంత కాలంగా వార్తలు హల్‌చల్ చేస్తున్న విషయం తెలిసిందే. అయితే, ఈ వార్తలపై ఇద్దరూ ఎప్పుడూ బహిరంగంగా స్పందించలేదు. తాజాగా ఈ రూమర్స్‌కు చెక్ పెడుతూ ఐశ్వర్య అభిషేక్ జంట ఒకే ఫ్రేమ్‌లో దర్శనమిచ్చారు. వీరిద్దరూ కలిసి తాజాగా ఓ ఈవెంట్‌కు హాజరయ్యారు. ఇద్దరూ బ్లాక్ డ్రెస్‌లు ధరించి ఫోటోలకు ఫోజులిస్తూ సందడి చేశారు. ఐశ్వర్య తల్లి బృంద్య, అను రంజన్‌తో కలిసి ఈ స్టార్ జంట సెల్ఫీలు దిగారు. ఇందుకు ంబంధించిన ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. కాగా, ఐశ్వర్యరాయ్, అభిషేక్ బచ్చన్ జంట విడాకులు ుకోబోతున్నదంటూ ఇటీవల వార్తలు తెగ హల్‌చల్ చేస్తున్నాయి. అభిషేక్ నటి నిమ్రత్ కౌర్‌తో రిలేషన్‌లో ఉన్నాడని.. ఈ క్రమంలోనై నుంచి విడిపోనున్నట్లుగా బాలీవుడ్ కోడై కూస్తున్నది. ఈ క్రమంలోనే ఏ పార్టీకి హాజరైనా బచ్చన్ ఫ్యామిలీ కుటుంబంతో సహా

Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written